జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 2 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## రూ.15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం

కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట, 9 మంది మృతి

అంచనాలకు మించి భక్తులు తరలిరావడమే ప్రమాదానికి కారణం

క్షతగాత్రులను పరామర్శించి, ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు

వివరాలు 3లో..

### శ్రీకాకుళం జిల్లాలో

# ఘోర విషాదం



- కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట, 9 మంది భక్తుల మృతి
- ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా పోటెత్తిన భక్తులు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం

శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడమే ఈ విషాదానికి కారణమైంది. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు కాశీబుగ్గ ఆలయానికి పోటెత్తారు. ఒక్కసారిగా రద్దీ పెరిగిపోవడంతో తోపులాట జరిగి, అది కాస్తా తొక్కిసలాటకు దారితీసింది. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే పలువురు భక్తులు కిందపడిపోయారు. వారిపై నుంచి ఇతరులు పరుగులు తీయడంతో ఊపిరాడక కొందరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషాద ఘటనలో భక్తులు మృతి చెందడం హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారికి వేగంగా, సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు చంద్రబాబు తెలిపారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరినట్లు వివరించారు.





## నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి.. 160 సీట్లు గెలుస్తాం

- ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయన్న అమిత్ షా
- గత 20 ఏళ్లలో బీహార్‌లో పురోగతికి పునాది వేశామన్న కేంద్రమంత్రి
- నితీశ్ పాలనలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయన్న అమిత్ షా

### బటన్ నొక్కి ఇంట్లో కూర్చొనే

# సీఎంను కాదు నేను

- పేదలకు సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే సీఎంను
- ప్రజల ధనం పైసా కూడా వృధా కానీయం
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తాం
- తుపాను నష్టం రూ.5244 కోట్లు
- రాష్ట్రంలో జరుగుతున్న ఫేక్ ప్రచారాలను నమ్మొద్దు
- శ్రీ సత్యసాయి జిల్లాలో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు



పెద్దన్నవారి పల్లి

పేదలకు సంక్షేమం అందించేలా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శనివారం ఆయన శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారి పల్లి సీఎం చంద్రబాబు లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. ప్రజల ధనం పైసా కూడా వృధా కానీయం. ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తాం. తుపాను నష్టం రూ.5244 కోట్లు. రాష్ట్రంలో జరుగుతున్న ఫేక్ ప్రచారాల నమ్మొద్దు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదు. వారి జీవితమే ఫేక్. వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి నాపై నెట్టేశారు. సీఎంగా నన్నూ మోసం చేశారు. సాక్షిలో గుండెపోటు అని వస్తే నేనూ నమ్మేశాను. నేనెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయను. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్ ను దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారు... ఆధారాలు చెరిపేశారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన - మిగతా3లో



### తొక్కిసలాటకు పూర్తిగా

# ప్రభుత్వ వైఫల్యమే

- రాష్ట్రంలో ఉన్న పోలీసు, ఇంటెలిజెన్స్ విభాగాలను పూర్తిగా రాజకీయ కక్షసాధింపులకు వాడుకుంటున్న చంద్రబాబు
- ప్రజల భద్రతనే కాదు.. ఈ రకంగా ఆలయాలకు వస్తున్న భక్తుల భద్రతను కూడా గాలికి వదిలేశారు
- లేని కల్తీ లడ్డూ వ్యవహారాన్ని సృష్టించి, అందులో రాజకీయ ప్రత్యర్థుల్ని ఇరికించడంపై చంద్రబాబుకి ఉన్న శ్రద్ధ, ఆలయాలకు వచ్చే భక్తులకు భద్రత కల్పించడంలో లేదు
- ఇప్పుడు ప్రైవేటు ఆలయం అంటూ, ఎలాంటి సమాచారం లేదు అంటూ తప్పించుకునే ప్రయత్నం

తాడేపల్లి

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటకు పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలనలో తనను మించిన వారు లేరంటూ చంద్రబాబు ప్రతీరోజూ గొప్పలు చెప్పుకోవడం ఒకవైపు కనిపిస్తూ ఉంటే, ఆయన పరిపాలనలో ఘోర వైఫల్యాలు - మిగతా3లో



## రూ.10 వేలు ఇస్తే తీసుకోండి... ఓటు మాత్రం జాగ్రత్తగా వేయండి

- బీహార్ మహిళలకు ప్రియాంక గాంధీ పిలుపు
- ఎన్నికల్లో ఓట్లను కొనేందుకు రూ.10,000 పంచుతున్నారన్న ప్రియాంక
- డబ్బులు తీసుకున్నా మీ ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు పిలుపు
- బీజేపీది డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్ అని విమర్శ
- నిరుద్యోగం, వలసలపై మోదీ, నితీశ్ సర్కార్ల వైఫల్యం

# ఈ నెల 3 నుంచి ధాన్యం కొనుగోళ్లు



- 48 గంటల్లోనే రైతులకు డబ్బులు
- నవంబరు 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు
- వాట్సాప్ సందేశంతో సులభంగా రైతుల రిజిస్ట్రేషన్
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం
- ధాన్యం కొన్న 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకు పైగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తాడేపల్లిగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల

రాష్ట్రంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నవంబరు 3వ తేదీన ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం విక్రయించాలనుకునే రైతులు సులభంగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఈసారి వాట్సాప్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ ఫోన్ నుంచి 7337359375 అనే వాట్సాప్ నంబర్‌కు - మిగతా3లో

# కాశీబుగ్గ తొక్కిసలాట..





- మృతులు , క్షతగాత్రుల టుంబాలను ప్రభుత్వమే ఆదుకుంటుంది
- నిర్మాణ లోపాలు, నిర్వాహకుల వైఫల్యమే కారణం
- మంత్రి నారా లోకేష్

**పలాస, ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే హుటాహుటిన శనివారం సాయంత్రం పలాస ఆసుపత్రికి చేరుకున్న ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం, పార్టీ తరపున అందించే తక్షణ సహాయాన్ని ప్రకటించారు. గుడి నిర్మాణంలో లోపాలపై దృష్టి : ఈ ఘటనలో మొత్తం 16 మంది క్షతగాత్రులు కాగా, వారిలో ముగ్గురు ఇంటెన్సీవ్ కేర్ యూనిట్ లో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఆలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారనే విషయాన్ని నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. దశల వారీగా గుడి నిర్మాణం జరిగింది. భారీ గేట్లు వేశారు కానీ, ఫౌండేషన్ (పునాది) బలంగా లేకపోవడం ప్రమాద తీవ్రతను పెంచింది. గుడి నిర్మాణంలో జరిగిన లోపాలపై పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతారని లోకేష్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయిలో వైద్యంతో పాటు ఇతర సహకారం అందిస్తామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు., వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎప్పుడెప్పుడు ఏయే కట్టేరో అన్న వివరాలు తెలుసుకుంటామని, ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా ఎమ్మెల్యేలు కూన రవికుమార్ గౌతు శిరీష, మామిడి గోవిందరావు, గొండు శంకర్, బగ్గు రమణ మూర్తి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తదితర ప్రముఖులు లోకేష్ తో పాటు పర్యటించిన వారిలో ఉన్నారు. డిఐజి గోపీనాథ్ శెట్టి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వంటి ఉన్నతాధికారులు కూడా మంత్రితోపాటు ఉన్నారు.

# టిడిపి కార్యకర్తల సంక్షేమమే మా లక్ష్యం

ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

సంక్షోభ సమయంలో టిడిపి కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండ..

గొట్టిగుండాల గ్రామంలో టిడిపి నాయకుడి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం..



**కొండాపురం నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లా, కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొండాపురం మండల టిడిపి క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు పదర్ల హజరత్ తండ్రి మస్తాన్ గారు గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి కారణంగా ఆయన ఎటువంటి పనులు చేయలేక, కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఇంతలో, ఇటీవల కురిసిన భారీ వర్షాలు వారి దురదృష్టాన్ని మరింతగా పెంచాయి. ఈ నెల 22.10.2025 రాత్రి కురిసిన కుండపోత వర్షానికి మస్తాన్ గారి ఇల్లు తీవ్రంగా దెబ్బతింది. ఇంటి స్లాబ్ పాడై పెచ్చులు ఊడిపోవడం వల్ల వర్షపు నీరు ఇంట్లోకి చేరి నివాసం అసాధ్యమైంది. ఆ రాత్రి మొత్తం కుటుంబం వర్షం నుంచి రక్షణ కోసం స్థానిక అంగన్వాడీ భవనంలో ఆశ్రయం పొందాల్సి వచ్చింది.ఈ పరిస్థితిని తెలుసుకున్న కొండాపురం మండల టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు వెంటనే స్పందించి విషయం ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారికి తెలియజేశారు. సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే సురేష్ గారు వెంటనే స్పందించి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.20,000/-ను స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేయించారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం వంటిది. మా కార్యకర్తలు లేదా వారి కుటుంబాలు ఇలాంటి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, వారికి సహాయం చేయడం మా బాధ్యత. ఎల్లప్పుడూ టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలినేని చంద్రబాబు నాయుడు, యారం కిష్టయ్య, అల్లిక మధు, దొడ్డేటిపల్లి రామ్మోహన్, వేమిరెడ్డి తిరుపాల్ రెడ్డి, తిమ్మారెడ్డి పద్మా రెడ్డి, తిమ్మారెడ్డి రవీంద్రారెడ్డి, వేమిరెడ్డి నర్సారెడ్డి , వేమిరెడ్డి శివనారాయణ ,చింత హనుమారెడ్డి,పదర్ల మాధవ,చింత సుబ్బారెడ్డి,పదర్ల సువర్ణమ్మ,చొప్పర మాలకొండయ్య,దేగల మాధవ మరియు నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు

**విజయవాడ :** దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా డ్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది. 21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ-కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు. ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది. ఫలితంగా మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు 'లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్' పేరుతో ఒక ప్రచార పుస్తకాన్ని సైతం ప్రచురించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు సులభంగా ప్రారంభించదగిన వివిధ వ్యాపార ఆలోచనలు ఇందులో ఉంటాయి.ఇప్పటి వరకు ప్రజలకు 'మన మిత్ర వాట్సప్ సేవలను' అందుబాటులో ఉన్నాయి. ఇందులో మహిళా సంఘాలకు కావాల్సిన వివరాలను పొందుపరుస్తున్నారు. ఇదో కీలకమైన మైలురాయిగా మారనుంది. ఈ వాట్సప్ సేవ ద్వారా, సంఘ సభ్యులు తమ వివరాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకోవచ్చు. వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక వివరాలు కూడా ఈ 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సభ్యుల్లో విశ్వాసం పెరుగుతుంది. తమ ఆర్థిక స్థితిపై పూర్తి అవగాహన ఉండటం వల్ల, మహిళలు తమ వ్యాపార నిర్ణయాలను మరింత పకడ్బందీగా తీసుకోగలరు.ప్రేరణా సఖి, లీప్ పుస్తకంఒక పథకం విజయం సాధించాలంటే, మార్గదర్శకత్వం, స్ఫూర్తి తప్పనిసరి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండు ప్రత్యేక డాక్యుమెంటేషన్ ప్రక్రియలను చేపట్టింది. ఇందులో విజయం సాధించిన వారి వివరాలు, వారి కేస్ స్టడీని చెప్పనున్నారు. ప్రేరణ సఖి వీటి ద్వారా సంఘాల సభ్యుల్లో అత్యున్నత వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల విజయగాథలను ప్రచురిస్తారు. ఈ విజయగాథలను మిగతా సభ్యులకు చెప్పడం ద్వారా స్ఫూర్తి పొంది, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోగలరు. లీప్ బుక్ ఈ పుస్తకం ద్వారా జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు అందజేస్తారు. ఆడిట్ నివేదికలను ఇందులో నమోదు చేస్తారు. ప్రభుత్వం పథకం అమలు తీరును నిరంతరం పర్యవేక్షించడానికి వీలుంటుంది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డిజిటల్ శిక్షణ, సాంకేతిక పారదర్శకత, ఈ-కామర్స్‌కు అనుగుణంగా బ్రాండింగ్ , సంస్థాగత శిక్షణ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. దీంతో రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రాన్ని మార్చగలదని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

## ధైర్యంగా రక్షణ చర్యలలో పాల్గొన్న పోలీసులను అభినందించిన ఎస్పీ



**బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను రక్షించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ అభినందించారు. ప్రమాదంలో ప్రాణాల పణంగా పెట్టి విధులు నిర్వహించిన ప్రతి పోలీసు అధికారి జిల్లా గర్వకారణమని అన్నారు.అద్దంకి సీఐ సుబ్బరాజు తక్షణ స్పందనతో వరదలో చిక్కుకున్న ఆరుగురిని డ్రోన్ సాయంతో రక్షించి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. అలాగే పర్చూరు ఎస్ఐ జి.వి. చౌదరి, పిఎస్ఐ పి. గోపి బృందం మొండి వాగులో చిక్కుకున్న 16 మందిని కాపాడినందుకు రివార్డులు పొందారు.ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సహకారం ప్రశంసనీయం అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమయాల్లో పోలీస్ యంత్రాంగం వేగంగా స్పందించాలని ఎస్పీ సూచించారు. ప్రజల విశ్వాసం కాపాడే విధంగా విధులు నిర్వహించాలన్నారు.జిల్లా పోలీసుల కృషి కారణంగా మొంథా తుఫాన్ ప్రభావం సమయంలో అనేకమంది ప్రాణాలు రక్షించబడ్డాయి. ఇది మొత్తం పోలీస్ బలగానికి గర్వకారణం అని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**బద్వేల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల భావనారాయణ నగర్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో కీటక జనత వ్యాధులను గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తిగత శుభ్రత పాటించడం వల్ల నీళ్ల విరోచనాలను అరికట్టవచ్చని తెలియజేశారు ఆహారం తినక ముందు ఆహారం తిన్న తర్వాత కాళ్లు చేతులు శుభ్రపరచుకోవడం వల్ల వ్యాధులు బారి నుండి తప్పించుకోవచ్చు అని తెలియజేశారు ఇందులో భాగంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమ కాటు భారీ నుండి తప్పించుకోవాలంటే ప్రతి శుక్రవారం తప్పకుండా ఫ్రైడే డ్రైడే పాటించాలని తెలియపరిచారు హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ ప్రతి సోమవారం దోమలకు నిలయమైన ప్రదేశాలను గుర్తించి ఏపీ ఏఎన్ఎం హెల్త్ యాప్ ద్వారా క్లియర్ చేయవలెను పగటిపూట కుట్టే దోమ ఏ డీస్ ఈజిప్ట్ అనే ఆడదామా డెంగ్యూ వ్యాధి వస్తుందని తెలియజేశారు హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు మాట్లాడుతూ ఆడ ఎలా ప్లస్ దోమ రాత్రిపూట కొట్టడం వల్ల మలేరియా జ్వరం వస్తుందని తెలియజేశారు పి మురళీదేవి గారు హెడ్మాస్టర్ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మరియు ఏఎన్ఎం సి వి సుబ్బనరసమ్మ ఆశ జయమ్మ కుమారి ఉపాధ్యాయ బృందం బి శైలజ జి జనార్ధన్ జి గురవయ్య జి వెంకటేష్ జిసి నరసింహ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం

› శిక్షల శాతం పెంపు లక్ష్యంగా సూచనలు



**బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో హత్యలు, మహిళలుపిల్లలపై జరిగిన నేరాలు, ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చూడాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ సూచించారు.శనివారం ఎస్పీ కార్యాలయంలో కోర్టు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, సీఐలతో కలిసి జైలు శిక్షల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్ట్ కానిస్టేబుళ్లు సమన్లు, వారెంట్లు సకాలంలో అమలు చేయాలని, సాక్షులను కోర్టుకు సమయానికి హాజరుపరచాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సత్సంబంధాలు కొనసాగించి కేసులు వేగంగా ముందుకు సాగేలా చూడాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు నుంచి కేసు తీర్పు వచ్చే దాకా రుజువులు, పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.న్యాయవ్యవస్థ పోలీసుల సమన్వయంతోనే బాధితులకు సత్వర న్యాయం చేకూరుతుందని, శిక్షల శాతం పెరిగితేనే నేరాలు తగ్గుతాయని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి. బాలమురళీకృష్ణ, సీఐలు, కోర్టు కానిస్టేబుళ్లు, మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి, చైర్పర్సన్ భవాని,





వైకాపా జిల్లా కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు

**గుంతకల్లు నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు వైకాపా పట్టణ అధ్యక్షులు ఎండిఆర్ ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి, గుంతకల్లు మున్సిపల్ చైర్పర్సన్ భవాని, వైకాపా జిల్లా కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు (చిన్నబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్యవిద్య, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో వైసిపి ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలను మంజూరు చేస్తే, ఇపుడు వాటిని పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టే కుట్రలను కూటమి ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి నుంచి కోటి సంతకాల సేకరణ చేపడుతు న్నామన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేసి వైద్య కళాశాలను ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామాజినేయులు, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు సాయిపోగు వీరష్, ఎస్టి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొనకొండ్ల అంజి, వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి వంశీ యాదవ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు నవీన్,పట్టణ అధ్యక్షులు మని,ఐటి వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు సూర్య రెడ్డి,రైతు సంఘ నియోజకవర్గం అధ్యక్షు లు బాబు రావు,యువజన విభాగం పట్టణ, మండల అధ్యక్షులు మనోజ్,శాంతు నాయుడు, ఎస్టి సెల్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బాబన్న, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నల్లన్న,ఉపాధ్య క్షలు రాశేఖర్,వాలంటీర్ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు పవన్,సీనియర్ నాయకులు నూర్ నిజామి, మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లైన్ మాబు,చెన్నమ్మ,వార్డ్ ఇంచార్జ్జామిల్, నాయుడు, వెంకటేష్,జాన్,నాగేంద్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు షాబుదిన్,పార్టీ సియర్ నాయ కులు శాస్త్రి, రాధాకృష్ణ, ఈరన్న, జయరాం రెడ్డి, గోవిందు నాయక్, యువజన విభాగం నాయకులు శ్రీను, జాఫర్, రాఖీ, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యనకు ఘనంగా అరుదైన సన్మానం.





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం తామరాకు గ్రామ సర్పంచ్ తోట అయ్యనను తామరాడ బిందు ఆశ్రమం భవానీ శంకర్ స్వామి ఆలయం లో శనివారం పెద్దలు ప్రజలు అందరూ కలిసి తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యనను ఎంతో ఘనంగా సన్మానించారు . ముందుగా ఆశ్రమ పీఠాధిపతులు తాతాచార్యులు పద్మనాభుని సత్యనారాయణ ఆచార్య లు శిష్యులు రాంబాబు కృష్ణ పెద్దిరెడ్డి లక్ష్మణ్ ఆకుల శ్రీను ముందు పూర్ణ కుంభం తో ఆయన స్వాగతం పలికారు . అనంతరం ఆశ్రమం లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ టిడిపి నాయకులు గోకేడ రాంబాబు మాట్లాడుతూ ఆలయాలకు గ్రామాల్లో రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గ్రామస్తులు మనసులో నిలిచారన్నారు . ఆశ్రమం కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనుకూల శ్రీకాంత్ గోకేడ సత్యనారాయణ అడబాల సుబ్బారాయుడు ఎంపీటీసీలు అల్లు శివరామకృష్ణ గోకేడ రాజా బండారు ప్రసాదు మాజీ ఎంపిటిసి పంచాది నానాజీ ఆరిశ సత్యనారాయణ పెద్దిరెడ్డి రాము గోకేడ ప్రసాదు గంధం బాబీలు పలువురు పూలమాలతో శాలువా కప్పి మెమొంటోఇచ్చి తోట అయ్యనను ఎంతో ఘనంగా సత్కరించారు ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ గ్రామాల అభివృద్ధి లో ముందు ఉండాలని పలు వురు ఆకాంక్షించారు.

# అమరుల త్యాగాలబాటలో ముందుకు సాగుదాం

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరణాల శివకుమార్.

**బద్వేల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** స్వాతంత్ర సమరయోధులు యువతకు స్పూర్తి ప్రదాతలు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాలబాటలో పయనిద్దామని కడప ఉక్కు సాధనే లక్ష్యంగా పోరాటాలు సాగిద్దామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోడీ ఎం చిన్ని వీరనాల శివకుమార్ తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం నాడు కడప నగరంలో నిహార్ స్కిల్ డెవలప్మెంట్ నందు నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 నవంబర్ 1 2 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు. అందరికీ విద్యా అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు. నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. అధికారంలోకి వస్తె ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేయకుండా చిన్నతరహా పరిశ్రమలు మూతపడే విధానాలు తెచ్చి ఉద్యోగాలు పోయే విధంగా చేసి నిరుద్యోగాన్ని పెంచుతున్నాడు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ అంబానీ,అదనికి దేశాన్ని దేశ సంపదను దోచిపెడుతున్నాడు అన్నారు. విభజన హామీలు లో ప్రధానమైన కడప ఉక్కు ను కేంద్రం పూర్తిగా విస్మరించింది అన్నారు. కడప ఉక్కు వస్తె ప్రత్యక్షంగా,పరోక్షంగా వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. తద్వారా రాయలసీమ లో వలసలు తగ్గుతాయని అన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికి ఏడాదికి 3000 భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు. రాబోవు రోజులలో విభజన హామీల సాధన కోసం,కడప ఉక్కు సాధన కోసం,ఉద్యోగాల భర్తీ



నోటిఫికేషన్ల కోసం ఎన్నికల హామీల అమలు కోసం గా పోరాటాలు సాగిస్తామని ఈ పోరాటంలో నిరుద్యోగ యువత పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సునీల్,జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్యా,నగర కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు పెద్దన్న, లోక నాథ్ రెడ్డి ,దినేష్ దేవేంద్ర, నీలవేణి, శివమ్మ ,కావ్య ,సంజీవరాయుడు ,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్

- వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు మృతి చెందడం బాధాకరం
- గాయపడిన భక్తులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుంది
- మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
- ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ. సి చైర్మెన్ కూన రవికుమార్



**పలాస , ప్రజా జ్యోతి న్యూస్:** పలాస ,కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటపై ఆముదాలవలస నియోజకవర్గం శాసనసభ్యులు,రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యాశాఖామాత్యులు నారా లోకేష్ , రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత , కేంద్ర పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ,విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తో కలిసి తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. నేడు వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘటన తనను కలచి వేసిందని రవికుమార్ అన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. పవిత్ర కార్తీక మాసం ఏకాదశి కావడం,భక్తులు అధిక సంఖ్యలో రావడంతోనే తొక్కిసలాట జరిగిందన్నారు. అలాగే దర్శనానికి వచ్చిన పలువురు భక్తులు మృతిచెందడంపై విచారం వ్యక్తం చేస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని ప్రభుత్వమే అందిస్తుందని అన్నారు.

## ఆర్టీసీ డిపో ముందున్న షాపు యజమానులతో సమావేశం నిర్వహించిన ఆర్డీవో చంద్రమోహన్




**బద్వేల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో ముందున్న షాపు యజమానులతో శనివారం ఆర్డీవో చంద్రమోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల పరిస్థితిపై షాపు యజమానులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. షాపు యజమానులు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆర్డీవో గారికి తెలిపారు. వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామమని ఆర్డీవో చంద్రమోహన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, బద్వేల్ అర్బన్ రూరల్ సీఐలు లింగప్ప కృష్ణయ్య ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని సమరెడ్డి అంజలి మృతి పై జిల్లా జాయింట్ కలెక్టర్ విచారణ.

**అనంతగిరి మండలం. నవంబర్ 1.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బీంపోల్ పంచాయితీ కేంద్రము లోగల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యఅభ్యసిస్తున్న సమిరెడ్డి అంజలి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో మృతి చెందింది ఈ విషయమై పత్రికలలో బాలిక మృతి పై కథనాలు వెలువడంతో అల్లూరి జిల్లా అధికారులు స్పందించి విచారణకు ఆదేశించడంతో శనివారం నాడు భీం పోలు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి బాలిక అంజలి మృతిపై విచారణ చేపట్టినట్లు విశ్వనీయ సమాచారం విచారణ సమయంలో స్థానిక విలేకరులు గాని. ఇతరులకు. నాయకులకు అనుమతించలేదు. జాయింట్ కలెక్టర్ విచారణ సమయంలో వాస్తవాలు రుజువైతే సంబంధిత విద్యాశాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు విశ్వనీయసమాచారం.

## మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షునిగా జక్కుల కిరణ్ ఎంపిక




**బద్వేల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు నియోజకవర్గ అధ్యక్షుని ఆహ్వానం మేరకు జి. చెన్నయ్య వర్గం జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచ నాగమల్లేశ్వరి గారు కడప జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ గారు పోరుమామిళ్ల పట్టణానికి విచ్చేసి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షునిగా జక్కుల కిరణ్ గారిని మరియు నియోజకవర్గ పరిధిలోని పోరుమామిళ్ల మండల అధ్యక్షునిగా జక్కుల కిషోర్ శ్రీ అవధూత కాశినాయన మండలం అధ్యక్షునిగా మోటపోతుల యవాను బి కోడూరు మండల అధ్యక్షునిగా గడ్డం యశోబు లను మరియు చాటకొండ విజయ ప్రతాప్,నాగదాసరి కార్తీక్,జింకతోటి విజయ్ కుమార్,బందెల మహేష్ నేలటూరు రవి,మోటపోతుల సుధాకర్,పుల్లయ్య లను మండల స్థాయిలోని వివిధ హెూదాలలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పినందుకు జాతీయ మహిళా అధ్యక్షురాలికి జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్,ఇత్రం పేట సర్పంచ్ జక్కుల పవన్,ఎంపీటీసీలు చెనరాయుడు,ఓబుల్ పతి,బండి ఓబులేసు, జింకతోటి శంకర్,స్వర్ణ ప్రభాకర్,కడుగు సత్యమయ్య నాగదాసరి శేఖర్, రంపాటి రాఘవ,నగదాసరి నారాయణ , వినయ్ వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిన్నూరు గ్రంథాలయమునకు ఇన్వెర్టర్ బాహూకరణ.

గ్రామస్తులు హర్షం.




**పోడూరు, అక్టోబర్ 31,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పోడూరు మండలం, జిన్నూరు గ్రామం లో ప్రసిద్ధ మైన శ్రీసీతారామ రాజు విజ్ఞాన ప్రభా లైబ్రరీ, శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ దాతల నుండి విరాళాలు వసూలు చేయుటకు కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా జిన్నూరు వాస్తవ్యులు, ప్రస్తుతం భీమడోలు మండల విద్యాశాఖ అధికారి 2 గా పని చేయుచున్న అయినపర్తి భాస్కర్ కుమార్,వీరి తండ్రి వెంకట హనుమంతరావు జ్ఞాపకార్థం ఇరవై వేల రూపాయలు విలువైన ఇన్వెర్టర్ బాహూకరించారని కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు అన్నారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ లేని సమయం లో పాఠకులు చదువుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుచున్నారని ఇన్వెర్టర్ వల్ల ఆ ఇబ్బందులు తొలగి పోయాయని తెలిపారు. చదువరులు సంతోషం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా నగదు రూపంలో సొసైటీ అధ్యక్షులు దేవల్ల ప్రసాద్ బ్రదర్స్ ఇరవై వేల రూపాయలు, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మత్స సూర్య నారాయణ రాజు పది వేల రూపాయలు, టీడీపీ గ్రామ అధ్యక్షులు పెన్మత్స కాశీ విశ్వనాధ రాజు, గోపాల కృష్ణం రాజు పది వేల రూపాయలు అందచేసారు. ఇన్వెర్టర్ ఏర్పాటు కార్యక్రమంలో పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మత్స సూర్య నారాయణ రాజు, ఉపాధ్యక్షులు బూడి కృష్ణ, సహాయ కార్యదర్శి ఆచంట సాయి రామ్, గ్రంథ పాలకురాలు బత్తుల జోగా రత్నం, టీడీపీ గ్రామ అధ్యక్షులు పెన్మత్స కాశీ విశ్వ నాద రాజు, వల్లూరు నాగ వర ప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# "కోటి సంతకాలు ఉధృతం"





**నెల్లూరు నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండల కేంద్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి... – జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలను రాష్ట్రానికి మంజూరు చేయించారు. – చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే వైద్య విద్యతో పాటు, వైద్యం దూరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. – ప్రజలు అనేక నిరసనల ద్వారా వ్యతిరేకిస్తున్నా, చంద్రబాబు తన స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపిస్తున్నాడు. – ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసి ముడుపులు అందుకోవాలని ఆలోచనతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రజల నుండి కోటి సంతకాలను సేకరించి రాష్ట్ర గవర్నర్ గారికి అందజేయాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రజల నుండి 60 వేల సంతకాలను సేకరించి రాష్ట్ర గవర్నర్ గారికి ప్రజల తరపున కోటి సంతకాల వినతి పత్రాన్ని అందజేస్తాం.కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని రాజ్యాంగ నేత అయిన గవర్నర్ గారు అడ్డుకట్ట వేయాలని కోరడం జరుగుతుంది.కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల్లో ఉద్యమ రూపం దాల్చింది.కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలే పోటీపడి మరీ, స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. రైతులకు అవసరమైన యూరియా అవసరమేర ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.ఎకరాకు మూడు బస్తాలే ఇస్తామంటూ, పరిమితులు పెడుతూ, రైతులకు యూరియా కార్డులు పంచడం దారుణం. అధికారులు రైతుల పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శించకుండా రైతులందరికీ సమృద్ధిగా యూరియాని అందించాలి.లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేసి సాధించి రైతులకు అందిస్తాం. కూటమి ప్రభుత్వంలో కింది స్థాయి నాయకుల నుండి పెద్ద నాయకుల వరకు అన్ని వర్గాల ప్రజలను దోపిడీ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల పంపిణీ తప్ప మరో చెప్పుకోదగ్గ సంక్షేమ కార్యక్రమం ప్రజలకు అందించలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మత్స్యకార చిరకాల కోరిక ఫిషింగ్ జెట్టి పనులను ప్రారంభిస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ పనులను అటకెక్కించింది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ముత్తుకూరు మండలంలోని ప్రతి గ్రామానికి మత్స్యకార ప్యాకేజీ అందించాం.సర్వేపల్లిలో ఎంతమంది శాసన సభ్యులుగా పని చేసినా, ఎవరి హయాంలో జరగని విధంగా, మట్టి, గ్రావెల్, ఇసుక, బూడిద దోపిడీ మయమైంది. సర్వేపల్లిలోని పరిశ్రమల నుండి బూడిద తరలించే లారీ డ్రైవర్ల వరకు కూటమినేతలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. సోమిరెడ్డి భారీ వర్షాలలో సర్వేపల్లి ప్రజల గురించి ఆలోచన చేయకుండా, తన రాబడి గురించి ఆలోచన చేస్తున్నాడు. సోమిరెడ్డి చేస్తున్న అవినీతి గురించి ప్రజలు పుంకాలు, పుంకాలుగా చెప్పుకుంటున్నారు. సోమిరెడ్డికి రైతులను అడ్డుపెట్టుకొని దోపిడీ చేయడం దోచుకోవాలనే ఆలోచన తప్ప మరో ఆలోచన లేదు.సోమిరెడ్డి షేక్ అవడం, రాబోవు రోజుల్లో ప్రజలు సోమిరెడ్డికి షాకిచ్చే పరిస్థితులకు నిదర్శనం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజల సొత్తును కూటమినేతలు దోచుకోవడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు .ఏడాది కాలంలోనే చంద్రబాబు ప్రభుత్వం ప్రజల్లో ఉనికిని కోల్పోయింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తుంది. ముత్తుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కోటి సంతకాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేసిన ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరున ధన్యవాదాలు.

# మా జెండా తెలుగుదేశం.. మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్.....





**అసమ్మతి లేదు.. వర్గాలు లేవు, పరాభం లేదు, వైసిపి పై విజయం సాధించాం,.**

**వైసిపి కుట్రలు, తిప్పి కొడతాం.. స్థానిక ఎన్నికల్లో విజయాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి కానుకగా ఇస్తాం.....!**

**వింజమూరు నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** మా జెండా తెలుగుదేశం అని మా నాయకుడు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారని మేమంతా ఒకటేనని, మా మధ్య వర్గ విభేదాలు లేవని, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు, వనిపెంట సుబ్బారెడ్డి, , మాజీ ఎంపీపీ, ఇనగనూరి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం మండల నాయకులు అందరు ఒకే వేదికపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ వైసిపి పార్టీకి ఉన్న పత్రికలో రోత రాతలు రాస్తున్నారని, మా మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని, మాకు వర్గాలు లేవని మాదంతా తెలుగుదేశం కుటుంబమని, మా నాయకుడు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారని తెలిపారు. వింజమూరుకు చెందిన ఒక వైసీపీ నాయకుడు చేసిన కుట్ర ఫలించలేదు అన్నారు. అందుచేత వారి దినపత్రికలో అబూత కల్పనలతో రాశారన్నారు. మా కుటుంబంలో చిన్న చిన్న మనస్పర్ధలు ఉంటే మేమే సర్దుకుంటామని, వాటిని రాజకీయం చేసేందుకు కుటీల ప్రయత్నాలు చేశారన్నారు. గతంలో అనుకున్న ఒప్పందం ప్రకారమే, ఇదంతా జరిగిందని, మాలో ఎవరు గెలిచినా ఒకటేనన్నారు. అలా జరిగి ఉండకూడదని, ఇప్పటికి కూడా ఎందుకు జరిగిందో అర్థం కావడం లేదన్నారు. మా అందరి లక్ష్యం ఒకటేనని వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీని ఎదుర్కొని, టిడిపి విజయాన్ని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారికి అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు మంత్రి శ్రీ నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్, అడుగుజాడల్లో నడిచి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడం మా అదృష్టంగా భావిస్తామన్నారు. ముగ్గురు నాయకులు కలసికట్టుగా చేతులు కలుపుకొని విక్టరీ చూపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కాటం రమణారెడ్డి, దంతులూరి వెంకటేశ్వర్లు, పాములపాటి మాల్యాద్రి, గురజాల వాసు నాయుడు, షేక్ రఫీ, గంగపట్ల హాజరత్, గవ్వల మల్లికార్జున, ఉప్పుటూరు రత్నం, గాలి శేషయ్య, ఎం రాయుడు, తిరుపతి ఆచారి, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కే ఎస్ నాయుడు, బి జయంత్ రెడ్డి, జి రామచంద్రారెడ్డి, భోజనపు ఆనంద్, తదితరులు ఉన్నారు.

# కాశీబుగ్గ దుర్ఘటన బాధాకరం

- నాడు తిరుపతి ,సింహాచలం , నేడు పలాస
- అంతులేని నిర్లక్ష్యం....అడుగడుగునా వైఫల్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వం
- వెంకన్న సన్నిధిలో 10 మంది ప్రాణాలు కోల్పడం విచారకరం
- కూటమి ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించింది
- చనిపోయిన వారికి , క్షతగాత్రుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి
- తొక్కిసలాట లో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు , రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు



**పలాస , ప్రజా జ్యోతి న్యూస్ :** పలాస కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట లో 10 మంది చనిపోయిన దుర్ఘటన పై వైసీపీ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు తొక్కిసలాట లో గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, జిల్లా పార్లమెంట్ సమన్వయ కర్త తమ్మినేని సీతారాం , మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆసుపత్రికి చేరుకుని భక్తుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ పలాస తొక్కిసలాట ఘటనకు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. కార్తీకమాసంలో వచ్చే పవిత్రమైన కార్తీక శుద్ధ ఏకాదశి రోజున భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి వస్తారని ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. తిరుమలలో తొక్కిసలాట , సింహాచలం గోడ కూలిన ఘటన , ఇప్పుడు కాశీబుగ్గ తొక్కిసలాట ఇలా ఒక్కో ఘటన లో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ ఘటన పై పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ,మృతుల కుటుంబాలకు , క్షతగాత్రుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఎండోమెంట్ పరిధిలో లేదని ప్రభుత్వం పక్కకి తప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వేలాదిగా భక్తులు ఆలయానికి చేరుకుంటారని తెలిసినప్పుడు కనీస భద్రతా చర్యలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఎప్పుడూ లేని అపచారలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు మాట్లాడుతూ చంద్రబాబు తన స్వార్ధ రాజకీయాల కోసం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ నాడు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో కల్తీ లడ్డూ అంటూ ఆడాలాడారని విమర్శించారు. ఇప్పుడు ఆ భారాన్ని ప్రజలు భరిస్తున్నారని మొన్న తిరుపతి లో ముక్కోటి ఏకాదశి రోజున ఆరుగురు , సింహాచలం లో ఏడుగురు , నేడు కాశీబుగ్గలో 10 మంది చనిపోయారని దీనికి బాధ్యత వహించాల్సిన పూర్తి భాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఇటువంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. చిన్న ఆలయం అయినా పెద్ద ఆలయం అయినా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవలసిన భాధ్యత దేవాలయ సభ్యులపై ఉంటుందని అన్నారు. ఇటువంటి ప్రసిద్ధి ఆలయాలకు భక్తులకు తరలివస్తారన్న ముందు చూపు ప్రభుత్వానికి ఉండాలని హితువు పలికారు. వీరితో పాటు ఎమ్మెల్సీ నర్తూ రామారావు , వైఎస్సార్ ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు , మాజీ కౌన్సిలర్ అల్లంశెట్టి ఉమా మహేశ్వర రావు ,టెక్కలి జెడ్పీటీసీ వసంత్ రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ పి శ్రీనివాస్ రావు , పలాస మండల పార్టీ అధ్యక్షులు దువ్వాడ రవి, సర్పంచ్ బమ్మిడి దుర్యోధన , బగాది హరి తదితరులు ఉన్నారు

## స్కూటర్ను ఢీకొన్న బస్సు



**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మైదుకూరులోని ప్రొద్దుటూరు రోడ్డులో బైపాస్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకులను బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రంలో జగన్ పరిపాలన కంటే చంద్రబాబు పరిపాలనలో పదిరెట్లు అవినీతి ఎక్కువైంది..

- గడిచిన 40 ఏళ్లుగా బీసీలను టిడిపి మోసం చేస్తోంది
- బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బొడే రామచంద్ర యాదవ్..



**కాకినాడ జిల్లా నవంబర్ 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాష్టంలో జగన్ కంటే చంద్రబాబు ప్రభుత్వంలో అవినీతి పది రేట్లు ఎక్కువైందని బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. శనివారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలో సగర్ల రామాలయం వద్ద 45 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహం గోపురంకు రూ. 2 లక్షలు కమిటీకి విరాళం అందించారు. అనంతరం బిసి ఐక్య సంరక్షణ సమితి అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో ఉన్న బీసీ, బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు రాజకీయ మార్పుకు రెండు పార్టీల దోపిడీకి రానున్న కాలంలో ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి మార్పు రావాలని కోరారు. ప్రజల్లో మార్పుకు బీసీవై పార్టీ కృషి చేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల బలం చూపించాలన్నారు. 16 నెలల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా అన్ని రంగాల్లో అవినీతి చేస్తుందన్నారు. పరిశ్రమల పేరుతో రైతులు భూములు లాక్కోవడం ఉద్యోగస్తులను వేధింపులు గురిచేయడంగా ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం గా పాలన సాగుతుందన్నారు. ఎన్నికల ముందు బీసీ హక్కుల రక్షణ చట్టం హామీపై ఇప్పటివరకు ఆలోచన చేయకుండా గడిచిన 40 ఏళ్లుగా టిడిపి బీసీలను మోసం చేస్తుందన్నారు. అలాగే ప్రతిపాడు నియోజకవర్గంలో బీసీలు అందరూ ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ బిసివై పార్టీ ఇంచార్జ్ గొ0ప శివకుమార్ యాదవ్, రామచంద్రపురం నియోజవర్గ బిసివై పార్టీ ఇంచార్జ్ బర్ల శ్రీనివాస్ యాదవ్, పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ శీరం శ్రీను, దేవర శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ పంపిణీ చేసిన: ఎమ్మెల్యేబీవీ



**గోనేగండ్ల నవంబర్ 01(ప్రజా జ్యోతి ):** మండల లో కన్నూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవ్వ తాతలకు దివ్యాంగులకు పింఛన్లు అందజేశారు. కన్నూర్ మాచాపురం చెరువులో నీరు నింపి గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అలాగే ఫిల్టర్ నీళ్ల షెడ్డును కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ పరిసరాలను సందర్శించి ప్రజల సమస్యపై సమావేశ కార్యక్రమం నిర్వహించారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఉపాధి హామీరాబోయే సంవత్సరానికి 38 లక్షల ఉపాధి పనులు గుర్తింపు.

**వాటి తీర్మానాలు తీసుకొని పథకం 20262027 ఆర్థిక సంవత్సరానికిఇప్పటి వరకు 13 గ్రామలలో గ్రామ సభలు పూర్తి చేసి 986 పనులు గుర్తించాము.**

**చివరి గ్రామసభలో తీర్మానం చేసిన అధికారులు, కూటమి నాయకులు.**



**పోడూరు, నవంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** రాబోయే సంవత్సరం ఉపాధి పనులు చేసుకోవడానికి 986 పనులు గుర్తించి వాటి తీర్మానాలు తీసుకోవడం జరిగిందని ఉపాధి హామీ పథకం మండల అదనపు అధికారి కే బాబురావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరులో శనివారం ఉపాధి హామీ పనులకు అంచనాలు తయారీకి చివరి గ్రామసభ సమావేశం గుమ్ములూరు గ్రామ పంచాయతీ నందు నిర్వహించారు.ఈసభకు అధిక సంఖ్యలో ఉపాధి శ్రామికులు, మేట్లు, గ్రామస్తులు మరియు ప్రజా ప్రతినిధులు హాజరైనారు . ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ గ్రామంలో రాబోయే సంవత్సరానికి 38 లక్షల పనులు గుర్తించి వాటి తీర్మానాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఈ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి శ్రామికులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కె దుర్గా రావు,బీజేపీ గ్రామ అధ్యక్షులు కె జయరామ్, జనసేన నాయకులు రాంబాబు, గొట్టుముక్కల రమేష్ మరియు కె. నాగలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య కాలనీ పర్యటన చేసిన సిపిఎం నాయకులు

కాలనీలో మోకాల్లో లోతు నీళ్లలో పర్యటన




**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు కొత్తపల్లి పంచాయతీ లోని సుందరయ్య నగర్ దాదాపు 18 సంవత్సరాల కిందట ఏసీలు ఎస్టీలు అక్కడ దాదాపు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి అయితే ఇంతవరకు వారికి మౌలిక వసతులు కల్పించడంలో కొత్తపల్లి పంచాయితీ పాలకులు అధికారులు విఫలమైనారని, పక్కనే ఉన్న స్థలాలు వ్యాపారాలు చేస్తున్న వారికి పెద్ద పెద్ద రోడ్లు వేయడం జరిగిందని నివాసం ఉన్న పేదలకు మాత్రం రోడ్డు లేవు డ్రైనేజీ లేదు అని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే ఇండ్లకు చేరుకునే దానికి కూడా లేదని అక్కడ ఉన్నటువంటి పేదలు వాపోతున్నారని పంచాయతీ ఆఫీసులో అడిగితే రోడ్డు వెయ్యము అక్కడ మాట్లాడుతున్నారు. వారెక్కడ పార్టీలు మారలేదని పార్టీలు మారి సంపాదించుకోవాలని ఆలోచన కూడా మాకు లేదని ఎవరైతే మాకోసం పనిచేస్తారో వారికే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేస్తామని, అవసరమైతే సర్పంచ్ గా పోటీ కూడా చేస్తామని అక్కడ ప్రజలు తెలిపారు. కొత్తపల్లె ఇప్పటికైనా పంచాయతీలోని సుందరయ్య నగర్ లో డ్రైనేజీ ఇరువైపులా రోడ్లు వేయాలని లేనిపక్షంలో పంచాయతీ ఆఫీస్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు పంచాయతీ లో నిరిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్లు చాపల చెరువుల మారిపోయాయని ఆ దారిలో ప్రతిరోజు సర్పంచ్ పంచాయతీ అధికారులు తిరుగుతున్నారు ఎంతోమంది మోటార్ సైకిల్ పై వెళుతూ కిందపడి వేల రూపాయల సెల్ ఫోన్లు ఆ రోడ్డుపై నిలిచిన నీళ్లలో బడి పనికిరాకుండా పోయాయని అన్నారు. మన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి వర్షంలోనే ఆ రోడ్డుపై నిలబడి అధికారుల ను పిలిపించుకొని జెసిబి లతో రెండు గంటల లోపు రోడ్డు మీద ఉన్న నీరు క్లియర్ చేసి నీళ్ళు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. ఈ రోజు ఆ రోడ్డులో ప్రజలు భయపడకుండా తిరుగుతున్నారని అన్నారు ఈ పర్యటనలో సిపిఎం సుందరయ్య నగర్ ఏరియా కార్యదర్శి శేఖర్, చెన్నమ్మ, డివైఎఫ్ఐ కార్యదర్శి లక్ష్మి సుజాత బయక కలమ్మ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్.జి.ఎఫ్ డివిజన్ స్థాయి పోటీలలో తుగ్గలి జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ








**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి జెడ్పి ఉన్నత పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు పత్తికొండలో జరిగిన, డివిజన్ స్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో తుగ్గలి విద్యార్థులు ఖో ఖో, కబడ్డి, లో 800 మీటర్ ఫస్ట్ ప్లేస్ రాధిక, లాంగ్ జంప్ లో రేణుక ఫస్ట్ ప్లేస్, 200 మీటర్స్ లో థర్డ్ ప్లేస్ సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. బాలుర విభాగంలో అండర్ 17. అరుణ్, రంజిత్, రామ్మోహన్, పవన్ ప్రకాష్ రెడ్డి, గర్ల్స్ విభాగంలో అండర్ 17.పవిత్ర లక్ష్మి, సమీరా, శిరీష, కబడ్డీ 17 మానస, ఖో ఖో. 14 బాల, బాలికలు కార్తీక్, కిరణ్,రేణుక, మహాలక్ష్మి,వర్షిణి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం జరిగింది అని వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలిపారు.పాఠశాల విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రీడలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణంఎం అని పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మేము ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుంటామని, ఈ విజయం మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ , కృషి వివిధ విభాగాలలో ప్రదర్శించిన అద్భుత ప్రతిభతో పోటీలలో విశేషంగా రాణించి, తమ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, కబడ్డీ, కోకో క్రీడలలో జూనియర్స్, సీనియర్స్ విభాగాలు రెండింటిలోనూ పాఠశాల విజేతలుగా నిలవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టిన్ , ఉపాధ్యాయ బృందము అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్ గౌడు, అలీ, గంగావతి, రంగ, రాము, సుంకన్న, నారాయణ, భీమేశ్వర్, సౌభాగ్య, నూర్జహాన్, నాయుడు, పాల్గొన్నారు

# దేవాలయంలో భక్తులకు అన్నదా న వితరణ చేయడం ఎంతో పుణ్యం:

తలారి.రామ్ చరణ్ తేజ
శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవాలయలో1000వ రోజు నిత్య అన్నదాన వితరణ





**గుంతకల్లు నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** కార్తీకమాసం రెండో శనివారం సందర్భంగా కాలువ బుగ్గ స్వామి శివ సాయి బాబా మరియు ఆలయ కమిటీ అయినా లాయర్ రవిశంకర్, సీనియర్ లాయర్ లక్ష్మీపతి, గాదిలింగప్ప,లక్ష్మీ నారాయణ స్వామి వారి దేవస్థానం దర్శించుకున్న అనంతరం తీర్థప్రసాదల స్వీకరించారు.శివ సాయి బాబా మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ దేవస్థానం మన జిల్లాలో ఎక్కడా లేని విధంగా కీర్తిశేషులు తలారి పరశురాముడు నిర్మించారు. రాబోయే రోజు ల్లో ఈ గుడి చాలా అద్భుతంగా ఉంటున్నారు.గాదిలింగప్ప మాట్లాడుతూ ఈ దేవస్థానం మునుముందు చాలా అద్భుతంగా ఉంటుంద ని ఈ దేవాలయంలో గుడి చుట్టూ చాలా విశిష్టతలు ఉన్నాయి బంగారు బల్లి,వెండి బల్లి,పరశురాముడు విగ్రహం 9.9 అడుగులు,ఆరోగ్య ప్రదాత ఆయన ధన్వంతరి మరియు 8.8 గరుడాల వారు 8.9 అడుగుల ప్రసన్నాంజనేయ స్వామి అందరూ విశిష్టతగా ఉన్నారు.అలాగే శనివారం రోజు భజన కీర్తనలు వింటూ చాలా సంతోషం ఉంది.అలాగే పల్లకి సేవ చాలా మహాద్భుతంగా ఉందని ఈ సేవ చేయాలన్న మనం ఎంతో పుణ్యం చేసి ఉండాలని ఈ కార్యక్రమం ప్రతి శనివారం శ్రీ లక్ష్మీ నారాయణ సేవలు జరుగుతూనే ఉంటా యి అని కోరారు.అలాగే నవంబర్ 1 రోజుకు 1000 రోజు అన్నదానం జరుపుకుంటున్నారు.ఇది చాలా గొప్ప విషయం అన్నదానాల కన్నా అన్నదానం చాలా గొప్పది. వాళ్ళ నాన్న లేకపోయినా తలారి పరుశురాముడు భార్య అయిన శకుంతలమ్మ, కుమారుడు రామ్ చరణ్ తేజ ఇద్దరు గుడిని సక్రమంగా అన్నదానాన్ని దిగ్విజయంగా నడుపుకుంటున్నారు. వీళ్ళం దరికీ మన ప్రోత్సాహం ఎప్పుడు ఉండాలని ముందు ముందుకు మేము గాని మేము మీలో పాలుపంచుకుంటామని కొనియాడారు.శ్రీ లక్ష్మీ నారాయణస్వామిఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. అలాగే ధర్మకర్త తేజ మాట్లాడుతూ ఈరోజు అన్నదానాన్ని 1000 రోజు జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ స్థాపించిన తలారి పరశురాముడు మన దగ్గర శారీరకంగా లేక పోయినా ఆయన ఎల్లప్పుడూ నిత్య అన్నదానం జరుగుతూ ఉండాలని ఆశయం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది భక్తులకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అనుగ్రహం ఉండాలని స్వామివారి సేవలో పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మురళి,మల్లికార్జున స్వామి, అయ్యప్ప,శివ రత్న,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు మేలు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
డీసీ పల్లిలో పింఛన్లు అందజేసిన కలెక్టర్



**డీసీ పల్లి, నవంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)**ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థికంగా భరోసా కలుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామంలో మండల అధికారులు, సచివాలయాల సిబ్బందితో కలిసి కలెక్టర్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా పింఛన్లు అందిస్తున్నామని, ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ చేసి నూరుశాతం పింఛన్లు మొదటిరోజే పూర్తయ్యేలా జిల్లా అధికారులు, సచివాలయాల సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పారు. రూ.4వేలు నుంచి రూ.15వేల వరకు అందిస్తున్న పింఛన్ సొమ్ము వలన లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

### మొంథా తుపానులో జిల్లా యంత్రాంగం పనితీరు భేష్

జిల్లాలో ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. తుపాను సమయంలో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన పెద్దగా నష్టం జరగలేదన్నారు. జిల్లాలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు ముఖ్యమంత్రి అవార్డులు ప్రదానం చేశారన్న కలెక్టర్, ఇది అందరికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోటిబిసంతకాలబిసేకరణ ప్రజా ఉద్యమంలో విద్యార్థిని విద్యార్థులను చైతన్యం చేస్తున్న ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే



**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మరింత బలం చేకూర్చేందుకు, ఈ రోజు ప్రొద్దుటూరు పట్టణంలోని మాస్టర్స్ కళాశాల ఛైర్మెన్ భాస్కర్ సహకారంతో కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించి వారి నుండి సంతకాల సేకరణను చేపట్టిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మరియు నియోజకవర్గ మహిళా కౌన్సిలర్లు, మహిళా విభాగం సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ సాధించిన గుంతకల్లు రోటరీ స్కూల్ విద్యార్థి సాయి సౌరిష్



**గుంతకల్లు నవంబరు 1 (ప్రజా జ్యోతి)**:స్థానిక మండి బజార్లో నివాసముంటున్న వంకదారు వీరేంద్ర వంకదారు సౌమ్య దంపతుల కుమారుడు పట్టణంలోని రోటరీ స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న" సాయి సౌరిష్ కర్నూల్ పట్టణంలో అక్టోబర్ లో జరిగిన చదరంగం టోర్నమెంట్ లో పాల్గొని "రాపిడ్ నందు రేటింగ్ 1440," బ్లిట్జ్, నందు రేటింగ్ " 1651 "అత్యధిక రేటింగ్ సాధించి అంతర్జాతీయ రేటింగ్ రికార్డ్ నెలకొల్పాడు. దాదాపు గా రెండు సంవత్సరా లుగా కోచ్ అనీల్ కుమార్,రామ రావు, దగ్గర శిక్షణ పొందుతు న్నట్లు తెలిపారు.

## ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ గా చేయాలి....



**ఉదయగిరి నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ తరపున ఉదయగిరి మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీమతి షేక్ షాజియా మేడం గారికి ఉదయగిరి కేంద్రంగా చేసుకొని ఉదయగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది ఎందుకంటే ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త రెవిన్యూ డివిజన్ల ఏర్పాటు గురించి కసరత్తు చేసే క్రమంలో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం మూడు రెవెన్యూ డివిజన్లో విస్తరించి ఉంది ఈ విధంగా ఉండడం వలన ఇక్కడ ఉండే ప్రజలకు చాలా కష్టాలు ఎదురయ్యే పరిస్థితి ఉంది కొంతమంది ఆత్మకూర్ డివిజన్ కు వెళ్లాల్సి ఉంది కొంతమంది కావలి డివిజన్ కు కొంతమంది కందుకూర్ డివిజన్ కు వెళ్లి వాళ్ళ పనులు చేసుకోవాలంటే చాలా ఘోర ప్రాంతాలకు వెళ్లి కష్టాలు పడేటువంటి పరిస్థితి ఉంది ఈ పరిస్థితి నుండి ప్రజలు బయటపడాలంటే ఉదయగిరి కేంద్రంగా చేసుకొని ఉదయగిరి రెవిన్యూ డివిజన్ ఒకటే మార్గమని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు కాబట్టి దీన్ని ఈ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాల్సిందిగా కోరడం జరిగింది అదేవిధంగా పెన్షనర్స్ అసోసియేషన్ తరపున మన ఉదయగిరి శాసనసభ్యులైనా కాకల సురేష్ గారి కూడా వినతిపత్రాన్ని పంపడం జరిగింది కాబట్టి శాసనసభ్యులైనా కాకర్ల సురేష్ గారు స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి ఉదయగిరి కేంద్రంగా ఉదయగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు ప్రయత్నం చేసి సాధించాల్సిందిగా విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయగిరి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన షేక్ ఖాదర్ బాషా, ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ బాషా, కోశాధికారి షేక్ అబ్దుల్ రషీద్, మరియు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్ ,పెన్షన్ ఆర్ అసోసియేషన్ సభ్యులు శ్రీ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దుద్దుకూరి...



**వరికుంటపాడు నవంబర్ 1 (ప్రజాజ్యోతి న్యూస్)** శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి ఎంతో మహిమ కలిగిన అంకాలమ్మ ఆలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పిసిసి సభ్యులు దుద్దుకూరి రమేష్ నాయుడు శ్రీకరం చుట్టారు. వరికుంటపాడు మండల పరిధిలోని విరువూరు గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందినటువంటి శ్రీ అంకాలమ్మ ఆలయ అభివృద్ధి కోసం గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఆలయ స్లాబ్ నిర్మాణం కోసం టెంకాయ కొట్టి ప్రారంభించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్లాబును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయానికి ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్లాబ్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించినటువంటి దుద్దుకూరి రమేష్ నాయుడును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాలెం సుబ్బరామిరెడ్డి, గడ్డం సుధాకర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కసాపురం ఆలయం అభివృద్ధి చెందితే గుంతకల్లు పట్టణం అభివృద్ధి చెందుతుంది:

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్**
**కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధిని సిపిఐ పార్టీ తరపున స్వాగతించిన జగదీష్**

**గుంతకల్లు నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్.ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పూర్వం ఎప్పుడు చూడలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం పరిశీలనలో భాగంగా స్వామిని ఆయన దర్శించుకోవడం జరిగింది.ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు చేసి శాలవాలతో సత్కరించారు.అనంతరం కసాపురం దేవాలయమును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కసాపురం దేవస్థానం అభివృద్ధి చెందుతే గుంతకల్ పట్టణంలో కూడా అభివృద్ధి బాటలో వ్యాపారాలు బాగా జరుగుతా యని అన్నారు. దేవాలయంలో తలనీలలో,లడ్డులో, ఔట్సో ర్సింగ్ వాళ్లతో లో డబ్బులు తీసుకొని అభివృద్ధికి నోచుకోలే దని అన్నారు.కానీ ఇప్పుడు ఉన్న ఈవో గాని ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి నోచుకోయిందని అన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కూడా అభివృద్ధి ఉన్నందుకే తిరుపతి కూడా అభివృద్ధి చెందిందని అలాగే కసాపురం దేవస్థానం కూడా అభివృద్ధి బాటలో నడిస్తే గుంతకల్లు కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికే దేవాలయానికి దాతలు 10 కోట్ల రూపాయలు ఉచితంగా విరాళాలు ఇచ్చారని ఇక్కడ ఉన్న అధికారులు చెప్పడం జరిగిందని దేవాల యం ఈవో అధికారంలో ఉన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అలాగే పూజారులు కసాపురం గ్రామ ప్రజలు సహకారంతో ఈ అభివృద్ధి చేపట్టడం సిపిఐ పార్టీగా స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ అభివృద్ధి గుంతకల్లు పట్టణం పై కూడా పడుతుం దని వ్యాపారాలు ప్రత్యక్షంగా పరోక్షంగా జరుగుతాయని అన్నారు.కసాపురం గ్రామం కూడా అభివృద్ధి చెందుతుం దని అన్నారు.గుంతకల్లు లో కాంగ్రెస్ కార్యాలయం నుండి రైల్వే మోరీ వరకు ఇరువైపులా రోడ్డు వెడల్పు చేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. దేవాలయం దగ్గర కూడా రూములు శుభ్రంగా ఉంచాలి భోజనశాల కూడా పెద్ద హాల్లో పెట్టాలని అన్నారు. ప్రభుత్వం, అధికారులు, గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అనుచరులు మరింత శ్రద్ధ వహించి దేవాలయంలో అవకతవకలు జరగకుండా చూడాలని కోరుతున్నాము.దేవాలయం అభివృద్ధిలో సిపిఐ పార్టీ కూడా



పాలు పంచుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జనతాదళ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మురళి,జిల్లా సమితి సభ్యులు బి మహేష్, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల్ నాయకులు ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్సిపిఐ నాయకులు ఉమ్మర్ భాషా, పట్టణ కార్యదర్శి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా ఏపీనే టాప్

**నవంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి నెలా పండగలా పింఛన్ల పంపిణీ సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరులో పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తోటపల్లి గూడూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశాం. ఈ పంచాయతీలో 375 మందికి నెలకు రూ.15.87 లక్షలు పింఛన్లు పంపిణీ చేస్తున్నాం..ఏడాదికి రూ.1.90 కోట్లు అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా రూ.2700 కోట్లు, ఏడాదికి 32 వేల కోట్లు పింఛన్ల పంపిణీ జరుగుతోంది. దేశంలోనే ఇదే అత్యధికం. రూ.8000 కోట్లు ఖర్చు పెడుతున్న తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో పింఛన్ రూ.2016 మాత్రమే. పెద్దరాష్ట్రమైన మహారాష్ట్ర రూ.1000 వంతున అందజేస్తూ ఏడాదికి రూ.3841 కోట్లు మాత్రమే ఖర్చుపెడుతోంది. తమిళనాడులో రూ.1000, గుజరాత్ లో రూ.750 చొప్పున పింఛన్ అందిస్తున్నారు. గుజరాత్ పింఛన్ల బడ్జెట్ రూ.1352 కోట్లు మాత్రమే. గుజరాత్ తో పోలిస్తే





ఏపీలో ఏడాదికి రూ.31 వేల కోట్లు అధికంగా పింఛన్ ఇస్తున్నాం. కర్ణాటకలో పింఛన్ రూ.600. ఏడాది బడ్జెట్ రూ.3780 కోట్లు. బీహార్ లో నెలకు రూ.400 చొప్పున పింఛన్ ఇస్తుండగా, ఏడాదికి రూ.4365 కోట్లు ఖర్చు. ఏపీలో 67 లక్షల 71 మందికి ప్రతి నెలా పింఛన్ పంపిణీ జరుగుతోంది. వృద్ధులు, వితంతవులకు ఏడాదికి రూ.48 వేలు, దివ్యాంగులకు రూ.72 వేలు పింఛన్ అందుతోంది.



మంచానికి పరిమితమైన వారికైతే ప్రతి నెలా రూ.15 వేలు చొప్పున ఏడాదికి రూ.1.80 లక్షలు ఇస్తున్నాం. ఈ లెక్కలన్నీ జగన్మోహన్ రెడ్డికి, బ్లూ మీడియాకు కనిపించవు. తోటపల్లి గూడూరులో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు రూ.74.80 లక్షలు పొందారు. తల్లికి వందనం పథకంలో 292 మందికి రూ.38.22 లక్షలు లబ్ధి చేకూరింది. సంక్షేమం అంటేనే తెలుగుదేశం.తెలుగుదేశం అంటేనే సంక్షేమం

# సంతానం లేని మహిళలకు ఒడిబియ్యం కార్యక్రమం







శ్రీపురంలో సుంకులమ్మ మరియు అక్కదేవతల దేవాలయం 15 వార్షికోత్సవం లో అనంతపురం జిల్లా గుత్తి మండలం శ్రీపురం గ్రామపంచాయతీలో వెలసిన సుంకులమ్మ గుడి సంవత్సరం సంతానం కానీ మహిళలకు దాదాపుగా 250 మంది దాకా సాంప్రదాయబద్ధంగా ఒడిబియ్యము పోయడం జరుగుతుంది ఈ ఒడి బియ్యం కార్యక్రమం ప్రతి సంవత్సరం కార్తీకమాసం రెండో వారంలో జరుగుతుంది ఈ అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమానికి అయ్యే ఖర్చు సుంకులమ్మ అక్కదేవతల గుడి సౌజన్యంలోనే వచ్చిన భక్తాదులకి సంతానం లేని వారికి ఒక చీర జాకెట్టు ఒడి బియ్యం మన ఇంట్లో మన అక్క చెల్లెమ్మలకు ఎలా ఒడిబియ్యం పోస్తామో అదేవిధంగా ఇక్కడ అమ్మవారి సన్నిధిలో సంతానం లేని వారికి ఒడి బియ్యం పోయడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ఒడిబియ్యం పోసుకోవడానికి అనంతపురం జిల్లాలోని నలుమూలల నుంచి అదేవిధంగా కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున మహిళలు వారి బంధువులు కలిసి రావడం జరుగుతుంది ఇక్కడ ఒడి బియ్యం పోసుకున్న వారికి సంతానం కలిగిన మహిళలు చాలామంది ఉన్నారు దాదాపుగా 150 నుంచి 180 మంది మహిళలకు సంతానం కలిగినట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు ఇక్కడ వచ్చిన వారు కూడా చెబుతున్నారు గత సంవత్సరంలో 230 మంది మహిళలకు ఒడి బియ్యం పోయడం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా 220 మందికి ఒడి బియ్యం పోయడం జరిగింది అనంతపురం మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తాదులకు అన్నదానం కల్పించడం జరిగింది అన్నదాన అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని అదేవిధంగా గ్రామంలోనే ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ప్రతి సంవత్సరం ఆనవాతిగా ఒడి బియ్యం కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమం పూర్తిగా రాములమ్మ అమ్మవారి సమక్షంలోనే జరుగుతుంది

# కోటి సంతకాలతోనే...పిల్లల బంగారు భవిష్యత్తు

**వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్**
**జడ్పిటిసి పులికొండ నాయక్**




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని చెరువు తండా గ్రామంలో జడ్పిటిసి పులికొండ నాయక ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం శనివారం ఇంటింటికి తిరిగి వెళ్లి ప్రజల సంతకాలు సేకరించారు. వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ మాట్లాడుతూ ,పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం తీసుకు వచ్చారని ఆరోపించారు. వైద్య కళాశాలలపై ప్రజాభిప్రాయాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి గవర్నర్ కు అందచేసి, ప్రయివేటకరణను అడ్డుకోవాలని వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాలను తీసుకు రాలేకపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయ మన్నారు.ఒక్క నూతన పక్కా గృహం కూడా మంజూరు కాలేదన్నారు. కోటి సంతకాలతో ప్రజల ప్రతిఘటన ఉద్యమానికి అపూర్వ స్పందనఒక సంతకం, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందన్న నమ్మకంతో కోటి సంతకాల ఉద్యమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత ఈ ఉద్యమంలో తమ భాగస్వామ్యాన్ని చాటుకుంటున్నారన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు స్వామి నాయక్, పి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బుగ్గలేటిపల్లెలో విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె నవంబర్ 1(ప్రజాజ్యోతి)** చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లెలోని విష్ణు విద్యా మందిర్ పాఠశాలలో శనివారం విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి అవినీతి రహిత పాలన అత్యవసరమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తేనే సమాజం పురోగతి సాధిస్తుందని చెప్పారు. చిన్న వయస్సు నుంచే నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ వంటి విలువలను అలవరచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## ముళ్ళపొదల్లో పసికందు




**నవంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నెల్లూరు జిల్లా...కోవూరు కోవూరు మండలం సాయిబాబా గుడి బస్టాండ్ వెనుక ఓ పసికందుని పారవేసి వెళ్లిన కసాయి తల్లి.. చిన్నారి ఏడుపు విని ఒక లారీ డ్రైవర్ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. స్పందించిన కోవూరు పోలీసులు ఆ పసికందుని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపిన వైద్యులు.పూర్తి వివరాలు దర్యాప్తులో చేయాల్సి ఉంది.

## ఆదివారం సాయంత్రం 5:26 గంటలకు షార్లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ప్రయోగం



**నవంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**సూళ్లూరుపేటజి ఎల్వీఎం 3-ఎం5 రాకెట్ ద్వారా 4,400 కిలోల బరువున్న జీశాట్-7ఆర్ (సీఎంఎస్-03) 3 ను నింగిలోకి పంపనున్న బాహుబలి రాకెట్ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో భారీ ప్రయోగానికి సిద్ధమైంది. అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లే ఇస్రో బాహుబలిగా పేరుగాంచిన ఎల్వీఎం 3-ఎం5 (మార్క్ 3) రాకెట్ ద్వారా జీశాట్-7ఆర్ (సీఎంఎస్-03) 3 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. భారత సైనిక అవసరాల కోసం ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహన్ని ఇస్రో అభివృద్ధి చేసింది. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం షార్ కు చేరుకుని శాస్త్రవేత్తలతో కలిసి ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. ఎల్వీఎం 3-ఎం5 రాకెట్ ఆదివారం సాయంత్రం 5:26 గంటలకు షార్లోని రెండో ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి ఎగరనుంది. దీనికోసం 24 గంటలు ముందు.. శనివారం సాయంత్రం 5:26 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రయోగానికి సంబంధించిన మిషన్ రెడీనెష్ రివ్యూ సమావేశం (ఎంఆర్ఆర్) షార్లోని బ్రహ్మప్రకాష్ హాలులో జరిగింది. అనంతరం రాకెట్ ప్రయోగ పనులను లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్)కు అప్పగించారు. షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ అధ్యక్షతన ల్యాబ్ వారు సమావేశమై చర్చించి.. ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇస్రో 4,400 కిలోల బరువైన సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇదే తొలిసారి. రాకెట్ నింగిలోకి ఎగిరాక తన మూడు దశలను పూర్తి చేసుకుని శిఖర భాగాన ఉన్న సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని 16.09 నిమిషాలకు కక్ష్యలోకి చేర్చేలా డిజైన్ చేశారు. శుక్రవారం ప్రీ కౌంట్డౌన్ నిర్వహించి రిహార్సల్స్ పూర్తి చేశారు.

## కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు-చెరువులో జరిగిన ఎన్టీఆర్ భరోసా



**కలిగిరి (ప్రజా జ్యోతి):నవంబర్ 01** పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారులు వంటి అనేక వర్గాలకు గౌరవప్రదమైన జీవనానికి తోడ్పడే ఈ పథకం, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ దృష్టికి నిదర్శనం. ప్రతినెలా మొదటి తేదీన పింఛన్ పంపిణీ ద్వారా ప్రతి లబ్ధిదారికి సమయానికి పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సిబ్బందికి ధన్యవాదాలు.

# దేవత వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..





**వింజమూరు నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** వింజమూరు మండలంలోని ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగిన దేవత మల్లికార్జునరావు సుజాత దంపతుల కుమార్తె లక్ష్మీ మానస వివాహ వేడుకలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య ఆతిథిగా హాజరై నూతన వధూవరులను స్వయంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధూవరుల భవిష్యత్తు జీవితము సుఖసంతోషాలతో, సంపద, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని వేడుకకు మరింత శోభను చేకూర్చారు.

# వింజమూరులో "ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్" ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల..







**వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్ష..!**

**వింజమూరు నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** వింజమూరు మండల కేంద్రంలో బయ్యపురెడ్డి రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్" కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ు వింజమూరులో నూతనంగా ప్రారంభమైన "ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్"స్థానిక ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో సమగ్ర సేవలను అందించి ఈ సంస్థ మరింత అభివృద్ధి చెంది, ఈ ప్రాంతంలో విశ్వసనీయమైన ఈవెంట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తూ రవిశంకర్ రెడ్డి మరియు ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలిపితే బద్వేల్ ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారు.

**రెవిన్యూ డివిజన్ ను మార్చితే టిడిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు........**

**సిపిఐ ఎంఎల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ హెచ్చరిక......**

**గోపవరం నవంబర్ 1( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడుఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించుకున్న బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలపకుండా యధావిధిగా కడప జిల్లాలోని కొనసాగించి రెవిన్యూ డివిజన్ ను యధా విధంగా ఉంచాలని , బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను ఏమాత్రం కదిలించిన టిడిపి ప్రభుత్వానికి బద్వేల్ నియోజకవర్గంలో పుట్టగతులు ఉండవని సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ హెచ్చరించారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ కోర్టులో డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారికి ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ రెవెన్యూ డివిజన్ గతంలో రాజంపేట రెవెన్యూ డివిజన్ గా ఉండేదని బద్వేల్ ప్రాంత వామపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు దళిత బహుజన ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో గత ప్రభుత్వం జిల్లాల విభజన భాగంగా రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటులో భాగంగా బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం మండలాలైన బద్వేలు, పోరుమామిళ్ల ,బి కోడూరు ,కలసపాడు కాశినాయన, గోపవరం తో పాటు మైదుకూరు నియోజకవర్గం లో %దీ%. మతం మైదుకూరు మండలాల ప్రజలు సంతోషించారని వారన్నారు. గతంలో రాజంపేటకు డివిజన్ గా ఉన్నప్పుడు కలసపాడు మండలం ఎగువ రామాపురం నుండి గోపవరం మండలం నుండి సూరో పల్లి నుండి రాజంపేటకు పోవాలంటే 150 కిలోమీటర్లకు పైబడి 500 రూపాయల ఖర్చుతో భూ సమస్యల పరిష్కారం కొరకు పోవాల్సి వచ్చేదన్నారు. దాంతో ఇక్కడ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అవస్థలు పడేవారన్నారు. రాజంపేటలో పని ముగించుకొని వచ్చేసరికి సిద్ధవటం దగ్గర రోడ్డుపైన చెక్కు పోస్ట్ మూసి వేయడంతో మైదుకూరు దారిన బద్వేల్ నియోజకవర్గానికి ఆయా మండలాలకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజా పోరాటాలు చేసి గత ప్రభుత్వం కృషితో బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఏర్పడి ఇప్పుడిప్పుడే భూ సమస్యలు పరిష్కారం అవుతున్న సందర్భంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ జిల్లాల విభజన కారణంగా రాజంపేట జిల్లాను చేయడం అందులో బద్వేల్ రెవిన్యూ డివిజన్ ని రాజంపేటలో కలపాలనటం ఊహాగానాలపై బద్వేల్ ప్రాంత, రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు విముక్తి కల్పించాలని వారన్నారు. ఏమాత్రం బద్వేల్ డివిజన్ ను రాజంపేటలో కలిపితే ఇప్పటికే బద్వేల్ నియోజకవర్గం లో ఐదు పర్యాయాలు టిడిపి గెలవనీయకుండా చేశారు ఇప్పుడు బద్వేలు ను రాజంపేట జిల్లాలో కలిపితే ,కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు బుద్ధి చెప్తారని గుర్తుంచుకోండి , రెవెన్యూ డివిజన్ ను రాజంపేటలో కలిపితే టిడిపి పార్టీ, కూటమికి పుట్టకథలు ఉండవని వారి హెచ్చరిక చేశారు. ఈ విషయంపై స్పందించిన ఆర్డిఓ చంద్రమోహన్ గారు బద్వేల్ రెవెన్యూ డివిజన్ కడప జిల్లాలోనే కొనసాగి రెవెన్యూ డివిజన్ యధావిధిగా ఉంటే డివిజన్లోని 9 మండలాల భూ సమస్యలను పరిష్కారం అయ్యేదానికి బద్వేల్ రెవిన్యూ డివిజన్ నడిబొడ్డున ఉండడంతో ఇటు బ్రహ్మ సాగర్ అటు సోమశిల వెనుక జలాలు బద్వేల్ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత సమస్యలు పరిష్కారంతోపాటు రైతులు, కార్మికులు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని వారన్నారు. తక్షణమే కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి ప్రజాభిప్రాయాలను తీసుకుపోయి డివిజన్ ఇక్కడే ఉండే విధంగా కృషి చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు బాబు, విజయరావ్, చంద్రపాల్, శివరాం తదితరులు పాల్గొన్నారు.




# ప్రోటోకాల్ వ్యవహారంలో కూటమిలో భగ్గుమన్న విభేదాలు



**తాళ్లపూడి, నవంబర్ 1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో కూటమి నాయకులు మధ్య మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి.తుఫాను నేపథ్యంలో పునరావాస కేంద్రాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యేముప్పిడి .వెంకటేశ్వరరావును మిత్ర పక్షాలైన జనసేన, బిజెపి కార్యకర్తలు నడిరోడ్డుపై అడ్డుకున్నారు మండలంలోకి వచ్చినప్పుడు మాకెందుకు సమాచారం ఇవ్వడం లేదని ఎమ్మెల్యేను జనసేన బిజెపి నాయకులు నిలదీశారు. దానికి బదులుగాఎమ్మెల్యే ఇరుపార్టీల మండల అధ్యక్షులకు సమాచారం ఇచ్చామని వారు మీకు చెప్పకపోతే ఎలా అని తిరిగి ప్రశ్నించారు.మీ వల్ల కాకపోతే చెప్పండి నేనే మీ అధిష్టానాల తో మాట్లాడుతానని అన్నారు. అన్నదేవరపేట సీనియర్ జనసేన నాయకులు చెవ్వూరి. బంగారాజు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ఇతర కార్యక్రమాలకు వచ్చేటప్పుడు ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఫోన్ చేసేవారు మరి ఇప్పుడు ఎందుకు చేయట్లేదని, గెలవక ముందు ఒకమాట గెలిచాక ఒకమాట అని ప్రశ్నించారు. మండలఅధ్యక్షుడు చెప్తే ఓట్లు వేయలేదని పార్టీ అధిష్టానం మేరకు పని చేసామన్నారు. గ్రామంలో ఎన్నికలలో కష్టపడి తిరిగి కూటమి గెలుపు కోసం కృషి చేసిన సుమారు 400 మంది జన సైనికులు గ్రామానికి ఎమ్మెల్యే వస్తే కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని జన సైనికులు నన్ను నిలదీస్తున్నారని వారికి నేను ఏ సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదన్నారు తుఫాన్ సమయంలో కూడా జనసైనికులతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా అప్రమత్తం చేశామన్నారు. గంటా.కృష్ణ విషయానికొస్తే ఎన్నికల సమయంలో ఎక్కడ ప్రచారంలో తిరిగి ఓట్లు అడిగిన దాఖలాలు లేవని అన్నారు. అధ్యక్షుడు అని చెప్పుకుని తిరిగే గంటా.కృష్ణ స్వగ్రామానికి ఎమ్మెల్యే పలుమార్లు అభివృద్ధి కార్యక్రమాలకు వెళితే ఏ ఒక్క రోజు కూడా తన గ్రామ పర్యటనలో ఎమ్మెల్యేతో కలసి పాల్గొన్న దాఖలాలు కూడా లేవని అన్నారు.సొంత గ్రామంలో కార్యక్రమాలకు పాల్గొనకుండా బయట గ్రామాల కార్యక్రమాలలో పాల్గొనవలసిన అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు అన్నారు. అసలు ఈ వ్యక్తి మండలంలో ఏ కార్యక్రమాలు చేస్తున్నారో చెప్పాలన్నారు.గ్రామ స్థాయిలో ఏ కార్యక్రమం చేయట్లేదు సరిగదా మండలం లో ప్రతిగ్రామంలోనూ పార్టీ కార్యక్రమాలు జనసైనికులు చేస్తుంటే మాలోమాకు విభేదాలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూటమి నాయకుల మధ్య విభేదాలు తలెత్తకుండా మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కష్టపడి పనిచేస్తుంటే గుర్తించకపోగా కనీసం మా మండలంలోకి గాని మా గ్రామాలలోకి గాని ఎమ్మెల్యే వచ్చినప్పుడు కనీసం సమాచారం ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు గ్రామస్థాయిలో కమిటీలు వేసి కూటమి నాయకత్వంలో విభేదాలు రాకుండా చూడాలన్నారు

## జిల్లా కలెక్టరేట్లో జన జాతీయ గౌరవ దివాస్ వేడుకలు




**బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. బీర్సా ముండా, అల్లూరి సీతారామరాజు వంటి మహానాయకులు గిరిజనుల హక్కుల కోసం పోరాడి సమాజ చైతన్యాన్ని తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. గిరిజన పిల్లలు చదువులో రాణించాలని, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.ప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యా శాఖఅధికారి పురుషోత్తం,సాంఘిక సంక్షేమశాఖఅధికారి రాజ్ దిబోరా, ఆర్డీవో గ్లోరియా.డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, వ్యవ సాయశాఖ ఏడి అన్నపూర్ణ, గిరిజన సంఘాల నాయకులు కె.ప్రసాదు, బి. వెంకటేశ్వర్లు, డి.రాముతదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సినీ నటుడు మంచు మోహన్ బాబు గారిని గృహప్రవేశానికి ఆహ్వానించిన

**: కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ :మంచూరు**



**గోపవరంనవంబర్1(ప్రజాజ్యోతిన్యూస్)** శనివారం నాడు కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి గారు. కడప జిల్లా బద్వేల్ లో ఎన్జీవో కాలనీ నందు తన నూతన గృహ ప్రవేశానికి ప్రముఖ సినీ నటుడు విద్యానికేతన్ విద్యా సంస్థల అధినేత మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్ బాబు గారిని శాలువాతో సన్మానించి నూతన గృహ ప్రవేశ పత్రికను ప్రేమపూర్వకంగా అందించి ఆహ్వానించిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి.

## వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన..... వి పి ఆర్ సిబ్బంది...



**నెల్లూరు నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వేమిరెడ్డి గారి తల్లిగారు వేమిరెడ్డి శ్యామలమ్మ గారి వర్ధంతి సందర్భంగా విపిఆర్ సిబ్బంది నెల్లూరు పరిధిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శనివారం నగరంలోని ప్రగతి ఛారిటబుల్ ట్రస్ట్, బి వి నగర్‌లో ఉన్న వాత్సల్య సంస్థలో అభాగ్యులకు అన్నదానం చేశారు. అనంతరం గీతామయి వృద్ధుల ఆశ్రమం, చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టుల నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్యామలమ్మ గారి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. శ్యామలమ్మ గారు జిల్లాకు మంచి నేతను, మనసున్న మహానుభావుడిని ఇచ్చిందన్నారు. తల్లి ఆశయ సాధనకు విపిఆర్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రైతు కార్య నిర్వహణ

**కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు.....**



**కలిగిరి నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారి సూచనల మేరకు కలిగిరి మండలం పెదకొండూరు పంచాయతీ లో అర్హులైన అందరికీ ,పెన్షన్ ఇవ్వడం ,అవ్వ తాత, ముఖాలో చీరు నవ్వులు వుండటం ,చాలా ఆనందంగా ఉంది అని,తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వహణ కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు, మాజీ సర్పంచ్ మొక్క హజరత్ రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పెంచలరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాతృభాష ద్వారానే ఆంగ్లభాషా నైపుణ్యం సాధ్యం

పరస. రాధాకృష్ణ




**తాళ్లపూడి, నవంబర్1, ప్రజాజ్యోతి న్యూస్** మాతృభాషపై మంచిపట్టు సాధించినప్పుడే ఆంగ్ల భాషా నైపుణ్యం పెరుగుతుందని రచయిత పరస. రాధాకృష్ణ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం నిర్వహించిన తెలుగు భాషా ప్రావీణ్యం అనే కార్యక్రమంలో పరస రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ పిల్లలకి అర్థమయ్యేవిధంగా ఒక కథను,కవితని చెప్పి పిల్లలచేత వెంటనే చెప్పించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను రాధాకృష్ణ సత్కరించారు. తెలుగు భాషకు ఎనలేని సేవను చేసిన మహనీయుల గురించి పిల్లలు చేసిన ప్రసంగాలు,నాట్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో సెయింట్ యుజిన్ ప్రిన్సిపాల్ జాన్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపాల్ ఆరోన్, కరస్పాండెంట్ జాన్ కిషోర్, ఉపాధ్యాయులు మురళి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల ఇళ్లు అంటే అంత నిర్లక్ష్యమా

**గిరిజనులు, దళితులను మోసం చేసిన వారిపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేయాలి**

**వరిగొండలో ఒక్క బేస్మెంట్ కూడా పనికిరాదని తేల్చిన ప్రత్యేక టీమ్**

**అమాయకులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు**

**కాంట్రాక్టర్ల గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే...ప్రతి ఇంటిని తిరిగి నాణ్యతతో కట్టించాలి..లేదంటే బొక్కలో వేయాలి**

**నా ఎస్సీలు, నా ఎస్టీలు, నాబీసీలు అంటూ జగన్మోహన్ రెడ్డి వాళ్ల కొంప ముంచేశాడు**

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా తోటపల్లి గూడూరులోని కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నవంబర్ 1 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించాను.ఎస్టీ కాలనీలో యాటగిరి కోనమ్మ ఇంటిని బేస్మెంట్ స్థాయిలోనే వదిలేయడం చూశాను. వైసీపీ ప్రభుత్వంలో రూ.15 వేలతో తూతూ మంత్రంగా బేస్మెంట్ వేసి రూ.70 వేలు డ్రా చేసేసుకున్నారు. గిరిజన మహిళ అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుని వైసీపీ నాయకుడు ఆ సొమ్ము తీసేసుకున్నాడు. బేస్మెంట్ స్థాయిలోనే ఈ విధంగా దోపిడీకి పాల్పడితే ఆ ఇళ్లలో గిరిజనులు నాలుగు కాలాలు ఎలా నివసించాలి. ఒక్క కోనమ్మే కాదు వేలాది మంది గిరిజనులు, దళితులు, నిరుపేదలను ఇలాగే మోసం చేసేశారు.టీడీపీ హయాంలో రూ.2.30 లక్షలుగా ఉన్న యూనిట్ కాస్ట్ ను జగన్మోహన్ రెడ్డి రూ.1.80 లక్షలకు తగ్గించారు. రూ.1.80 లక్షల్లో రూ.లక్ష వైసీపీ నాయకులు, కాంట్రాక్టర్లు తినేస్తే మిగిలిన డబ్బులతో కట్టిన ఇళ్లు ఎన్ని రోజులు ఉంటాయి. గిరిజనులు, దళితులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు. ఈ ఘటనలపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేయాలి. డబ్బు మెక్కేసిన వారి దగ్గర కక్కించి తిరిగి ఆ ఇళ్లను నాణ్యతతో కట్టించాలి. తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీసులు అందరూ కలిసి పేదలకు న్యాయం చేయాలి.ఇళ్లు నాణ్యతతో కడితే సరి లేదంటే బొక్కలో వేయండి. పేదల ఇళ్ల నిర్మాణంలో ఇంత నిర్లక్ష్యమా గిరిజనులు, దళితులు అంటే లెక్కలేదా. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయుడు గిరిజనుల ఇళ్ల



యూనిట్ విలువను రూ.75 వేలు పెంచి రూ.2.55 లక్షలు చేశారు. దళితులు, బీసీల ఇళ్ల యూనిట్ విలువను రూ.2.30 లక్షలకు పెంచారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నన్నాళు నా ఎస్టీలు, నా ఎస్సీలు, నా బీసీలు అంటూ వాళ్ల కొంపలు ముంచాడు. వరిగొండలో గిరిజనుల ఇళ్లను పరిశీలించేందుకు నిన్న ఒక ప్రత్యేక టీమ్ వచ్చింది. ఒక్క ఇంటి బేస్మెంట్ కూడా పనికిరాదని ఆ టీమ్ తేల్చింది. పనికిరాకుండా బేస్మెంట్లు కట్టిన వారి గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే తిరిగి ఆ ఇళు కట్టించాల్సిందే.

# అంకాలమ్మ గూడూరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు జిల్లాపరిషత్ హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడాపోటీలలో పాల్గొని తమ ప్రతిభాపాటవాలతో రాష్ట్రస్థాయికీ ఎంపికైనట్లు గూడూరు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ అరుణ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాస్థాయిలో అక్టోబర్ 31న, రాయచోటి మాసాపేట జిల్లాపరిషత్ హైస్కూలు క్రీడామైదానంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ జిల్లాస్థాయి పోటీలలో బేస్ బాల్ పోటీలలో అండర్ 14 విభాగంలో భానుకుమార్, సాఫ్ట్ బాల్ పోటీలలో అండర్ 17 విభాగంలో అరవిందనాథరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వీరు నవంబర్ నెలలో చిత్తూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో పాల్గొంటారని, ఉత్తమ ప్రతిభ కనపరిచిన తమ పాఠశాల విద్యార్థులకు, వీరిని తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయురాలు (ఫిజికల్ డైరెక్టర్ ) శిరీషకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు హెడ్మాస్టర్ పేర్కొన్నారు. అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన మట్టిలో మాణిక్యాలైన విద్యార్థులు మంచి క్రీడాస్ఫూర్తితో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో విద్యార్థుల అకడమిక్ విభాగంలో గాని, క్రీడలలోగాని ప్రతిభవంతులకు తమ సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు తెలిపారు.



# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**గోపవరం నవంబర్ 1( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు.డిసెంబర్ 6 ,7 కడపలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి. కార్పొరేట్ మతతత్వ, మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ కార్పొరేట్ మతతత్వ మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం , సమానత్వం సౌభ్రాతత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లె ప్రజల ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మిద్దామని డిసెంబర్ 6, 7వ తేదీలలో కడప నగరంలో జరుగుతున్న 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం గోపవరం మండలం సంద్రపల్లె, రాచాయపేట, రామాపురం తదితర ప్రాంతాలలో కరపత్రాలు విడుదల చేసి పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంపద సృష్టి ఇంచి సంక్షేమం తెస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన డబల్ ఇంజన్ సర్కారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని.ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రస్తుతం సంపదను కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే కార్యక్రమంలో ఉన్నారని ప్రజాసంపదైన లాభాలలో నడుస్తున్న వివిధ రకాల ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పచెప్పడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గంగవరం పోర్టు మత్సకారులపై కాల్పులు జరిపి మరి ఆదాని కంపెనీకి అప్పజెప్పాలని ,బార్కెట్స్ గనులను జిందాల్ కంపెనీకి కడప గనులను మిట్టల్ కంపెనీకి అప్ప చెప్తున్నారు. అధికారం కోసం ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ గా మిగిలిపోయిందని, మనువాద శక్తులను దన్నుగా ప్రోత్సహిస్తూ అధికార మార్గమే కార్యక్రమం చేపడుతుందని మనువాద భావాజాలంతో యువత భవితమవుతున్నారని , మహిళలపై అత్యాచారాలు షెడ్యూల్ కులాలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని వారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఏమీ అమలు చేయడం లేదని స్పెషల్ స్టేటస్ లేదని, పోలవరం ప్రాజెక్టుకు అంతంత మాత్రమే నిధులు కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేయడం దారుణమన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో ఘోరంగా విఫలం చెందారని రాష్ట్రంలో వెనుకబడినటువంటి ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాలను అభివృద్ధి చేయడానికి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నిలుపుదల చేయడానికి రాష్ట్రానికి నిధులు, స్పెషల్ స్టేటస్ సాధించడానికి ,నానాటికి ప్రతిరంగంలో హద్దులు మీరిన ప్రైవేటీకరణను నివారించడానికి ప్రజా ఉద్యమాలే ప్రత్యామ్నాయమని అందుకోసం వామపక్ష విప్లవ ప్రజాస్వామ్య వాదులు అందరూ కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహించడమే సిపిఐ ఎంఎల్ ధ్యేయమని ఈ నేపథ్యంలో రాష్ట్ర మహాసభలు కడపలో వేదిక కాబోతున్నాయని, జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని, అదే తరహాలో పట్టణ గ్రామీణ ఉపాధి హామీ కార్మిక చట్టం తీసుకురావాలని, వైద్య రంగంలో ప్రైవేటీకరణ రద్దు చేయాలని మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించి 4 విధానాన్ని రద్దు



చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ నిలిపివేసి పరిశ్రమలలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని నిరుద్యోగ యువతకు ప్రతినెల 5000 రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లించాలని , స్కీం వర్కర్లు అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్ని రంగాలలో కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి కార్మికులందరికీ ప్రభుత్వమే చెల్లించాలని, అదేవిధంగా భాకరాపేట, గిద్దలూరు రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని సోమశిల నుండి బద్వేల్ ప్రాంతానికి చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర మహాసభలలో చర్చ చేసి భవిష్యత్ పోరాటాలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. 6 తేదీ జరగబోవు ర్యాలీ బహిరంగ సభలో వందలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు బాబు, చంద్రపాల్, గోపవరం కమిటీ నాయకులు భాష, రంతు, సుబ్బయ్య, చెన్నయ్య, కన్నమ్మ, గురు స్వామి, మహమ్మద్ భాష తదితరులు పాల్గొన్నారు.


# కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన

**తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు**

**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తి కొనుగోళ్లలో అక్ర మాలకు చెక్ పెట్టేందుకు సీసీఐ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందని, కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తుగ్గలి మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు అన్నారు. శనివారం తుగ్గలి మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో రైతుల అవగాహన కార్యక్రమంలో భాగంగా పత్తి రైతులు యాప్‌లో నమోదు, 8 శాతం తేమ ఉంటే ప్రభుత్వం రూ.8100 మద్దతు ధర ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు, తుగ్గలి మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ పత్తి రైతులు తమ వివరాలతోపాటు సాగుకు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ లేకుండా ఉంటుందని, తేమ శాతం ఆధారంగా సీసీఐ ధర చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలహాదారుడు రామచంద్ర రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు,



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ..



**కావలి నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** తుమ్మలపెంటకు చెందిన వాయిల శ్రీనివాసులు శ్రీమతి పార్వతమ్మ కుమార్తె తనుజ వివాహం కార్యక్రమం శనివారం అల్లూరు మండలం, నార్త్ మోపూరు గ్రామం డి వి ఆర్ కళ్యాణ మండపం లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. .వధూవరుల భవిష్యత్తు జీవితము సుఖసంతోషాలతో, సంపద, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..కావలి రూరల్ మండలం గ్రామానికి చెందిన వాయిల శ్రీనివాసులు రమాదేవి వారి సత్యనారాయణ వ్రతం, తుమ్మలపెంట స్వగృహం నందు జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి .కావలి రూరల్ ఎస్సై తిరుములరెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్,కార్యక్రమం శనివారం కావలి పట్టణంలోని యస్ ఆర్ కన్వర్షన్ జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని వేడుకకు మరింత శోభను చేకూర్చారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే...



**కావలి నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** కావలి పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాసులు నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ“అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో ప్రజలందరికీ శాంతి, ఆనందం కలగాలని కోరుకుంటున్నాను. స్వామివారి చల్లని చూపులు కావలి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి” అన్నారు.

## తుఫాను తాకిడిని అడ్డుకున్న కలెక్టర్, ఎస్పీ కృషి భేష్

**: ఎమ్మెల్యే వేగేశన**



**బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొందా తుఫాను కారణంగా బాపట్ల నియోజకవర్గంలో ఎక్కడా ప్రాణనష్టం జరగకపోవడం జిల్లా అధికారుల సమర్థతకు నిదర్శనం అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ నాయకత్వంలో అధికారులు రాత్రింబగళ్లు కష్టపడి తుఫాను బీభత్సాన్ని అడ్డుకున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ సూచనల మేరకు బాధితుల పునరావాసం, రేషన్ సరుకుల పంపిణీ, వైద్య సదుపాయాల కల్పనలో జిల్లా యంత్రాంగం అద్భుతంగా వ్యవహరించిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కృషిని అభినందించేలా ఉందని నరేంద్ర వర్మ అభిప్రాయపడ్డారు.

## శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు.



**రుద్రవరం నవంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి భక్తులు కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారము ఏర్పాటు చేశారు.

## పింఛన్ అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ ఎగువశోభ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శ్యామ్.

**కార్యదర్శి రమేష్.**



**అనంతగిరి మండలం.నవంబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి కొత్తవలస గ్రామంలో శనివారం నాడు ఎగువ శోభ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్యామ్. ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు కలిసి వృద్ధులకు. వితంతువులకు. వికలాంగులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు. ప్రజాసేవకుడు. పార్టీ విధేయుడు.పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్న యువ కిషోర్ శ్యామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ప్రతి నెల క్రమం తప్పకుండా లబ్ధిదారులకు పింఛన్లు అందజేసే ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికె దక్కుతుందని పింఛన్లు పొందే లబ్ధిదారులు గమనించి ప్రభుత్వానికి సహకరించాలని గతంలో ఈ విధంగా లేదని పింఛన్ల పంపిణీ విషయంలో అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా అధికారులు.నాయకులు కలసి పింఛన్లు పంపిణీ చేసేటట్టు చర్యలు తీసుకోవడం ఎంత గొప్ప విషయం అనేది ప్రజలు గమనించాలని అధ్యక్షుడు శ్యామ్ కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామన్న. వంతల రాంబాబు. సాయి. మాజీ వార్డ్ మెంబర్ పెంటన్న. సచివాలయ సిబ్బంది చంద్రమౌళి. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ సామాజిక భద్రతకు భరోసా








ఎమ్మెల్యే వసంత!

**జి..కొండూరు:(అక్టోబర్ 01 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ "ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నట్లు వెల్లడించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత, నేత కార్మికులతో పాటు సామాజికంగా వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా 4 వేల రూపాయల నుంచి 15 వేల రూపాయల ఆర్థిక సాయం పింఛన్ రూపంలో లభిస్తుందన్నారు. అలాగే మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా నవంబర్ నెలకు సంభందించి 42,094 మందికి రూ.18,18,28,000లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. రెడ్డిగూడెం మండలంలోని 7,169 మందికి రూ.3,06,13,500లు, మైలవరం మండలంలోని 9,527 మందికి రూ.4,12,26,500లు, జి.కొండూరు మండలంలోని 8,490 మందికి రూ.3,63,22,000లు, కొండపల్లి మున్సిపాలిటీలో 5,236 మందికి రూ.2,30,73, 000లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4,755 మందికి రూ.2,04,82,500లు, విజయవాడ రూరల్ మండలంలోని 6,917 మందికి రూ.3,01,10,500లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే దార్శనికులు సీఎం చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం పథకాలు వర్తింప చేస్తోందన్నారు. ఏపీకి పరిశ్రమలు భారీగా తీసుకువచ్చి ఇక్కడ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి, రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల ఏర్పాటుతో ఏపీ సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా' 4 వేల రూపాయల నుంచి రూ 15 వేల రూపాయల వరకు పింఛన్లు పెంపుదల, 'దీపం 2.0' కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' కింద పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15వేలు, 'స్త్రీ శక్తి' కింద ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 'అన్నదాత సుఖీభవ' కింద రూ.20 వేల పెట్టుబడి సాయం, 'ఆటోడ్రైవర్ల సేవలో' కింద ఆటో సోదరులకు రూ.15 వేలు, 5 రూపాయలకే టిఫిన్, భోజనం అందించే 'అన్న క్యాంటీన్ల' పునరుద్ధరణ తదితర పథకాలు పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఉపయోగ పడుతున్నాయన్నారు. అలాగే మొంథా తుఫానును కూడా కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ పకడ్బందీగా చర్యలు చేపట్టి ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను రక్షించడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లోనే సరుకులు






:ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(అక్టోబర్ 01 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మైలవరం పట్టణంలో రెండు చౌక ధరల దుకాణాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడు తుందని తెలిపారు. అలాగే పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు 5నెంబరు దుకాణం తమ్మిశెట్టి రజనికి , 43వ దుకాణాన్ని పాకలపాటి పార్వతికి ప్రభుత్వం కేటాయించిందని వారికి ఎమ్మెల్యే వసంత శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎల్.ఓ.సి అందజేత. మైలవరం మండలంలోని మర్సుమల్లి గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడు గొల్లపూడి నాగేశ్వరరావుకు వైద్య చికిత్సల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ ను కూడా ఎమ్మెల్యే వసంత మైలవరంలో అందజేశారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం





**శిరివెళ్ల నవంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ఆదేశాల మేరకు సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నక్క మరియమ్మ గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఇందూరు శేషారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గోవింద పల్లి గ్రామంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఇంటింట పర్యటించి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను పి పి పి విధానంతో ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు గంగ దాసరి ఎరుకల రెడ్డి నర్ల రాజశేఖర్ రెడ్డి లింగారి రమణారెడ్డి పంజుగుల శేఖర్ రెడ్డిలింగారి పుల్లారెడ్డి మద్దిలేటి రెడ్డి డిబ్బిశ కాశి రాజు తిరుమలేంద్రయ్య పగిడి కేశాలు శివలింగ ప్రసాద్ బొంత నారాయణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సీనియర్ జర్నలిస్ట్ ఉడతా అప్పారావుకు ముద్రగడ గిరిబాబు పరామర్శ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** సీనియర్ జర్నలిస్ట్, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావును శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు శనివారం అప్పారావు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ తీవ్ర ప్రగాఢ సంతాపన్ని తెలియజేసారు. అయన వెంట కట్టు సూరిబాబు, మద్రా చిట్టిబాబు, కట్టు నాని, బులిపే గోపి, బత్తిన సత్యన్నారాయణ, నేతల నాగేశ్వరావు, మురా నాగేశ్వరావు, సాదే డేవిడ్ రాజు, సలాది నేరయ్య, సాదే సూరిబాబు, గుద్దాటి రాజు, తదితరులు ఉన్నారు.

## కమ్మూరు లో వివాహ రిసెప్షన్ కు హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** యక్కలూరి ఆదినారాయణ రెడ్డి కుమారుడు ఈశ్వర్ రెడ్డి వెడ్స్ హేమ రాధికా కమ్మురు గ్రామం కుడేరు మండలంస్వగృహం నందు కమ్మురు గ్రామం కుడేరు మండలం లో జరిగినది. వీరి పెళ్లి రిసెప్షన్ కు వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎక్స్ ఎమ్మెల్యే ఉరవకొండ ఇంచార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి, కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, కూడేరు మండల పరశీకులు నరేష్, కమ్మూరు రంగారెడ్డి, సంగప్ప, రామసుబ్బారెడ్డి రెడ్డి, వెంకట రామి రెడ్డి, రాము, ఓబులేష్, అదేప్ప, పెద్ద రంగారెడ్డి, కారుట్లపల్లి ఆకులప్ప, కుమారభసప్ప, బ్యాల నారాయణస్వామి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నందిపాడు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో వైద్య పరీక్షలు



**దుత్తలూరు నవంబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి ) డి. ప్రసాద్** దుత్తలూరు మండలం నందిపాడు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆయుబ్ అప్సర్ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది . ఆయన మాట్లాడుతూ మారిన వాతావరణం పరిస్థితులను అనుగుణంగా మనము కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు మనకు ఎటువంటి జబ్బులు దరి చేరవని పేర్కొన్నారు. పర్యావరణ పరిశుభ్రత ప్రతి ఒకరి బాధ్యతగా తీసుకున్నప్పుడే పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ కూడా మురికి లేకుండా చూడాల్సిన అవసరం ఆరోగ్య సిబ్బందిపై ఉందని అన్నారు. వైద్య సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన లక్షణం 100% పూర్తి చేయాలని సూచించారు. జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే మనం తినే ఆహారం కూడా వేడిగా ఉండే ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య క్యాంపులు పెట్టి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కాంచి చల్లార్చిన నీరు తాగినప్పుడు వ్యాధులు గారి చేరకుండా చూసుకోగలుగుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్, కడప జిల్లా ప్రతినిధి** కడప నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా. శ్రీమతి వెంకట జ్యోతిర్మయి ప్రతాప ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసిన జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.

## దోమలతో బెంబేలెత్తుతున్న కలిగిరి ప్రజలు



**కలిగిరి (ప్రజా జ్యోతి):నవంబర్ 01** దోమలకు ఆవాసంగా డ్రైనేజీ కాలువలు. .. సీజనల్ వ్యాధులు ప్రబలుతాయేమోనని భయాందోళనలలో ప్రజలు..ప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు..కనీసం నెలకు ఒకసారి అయినా ఫాగింగ్ చేయని పంచాయతీ అధికారులు. కలిగిరి మండలంలో దోమల విజృంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకో లేకపోతున్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కలిగిరి మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు డ్రైనేజీ కాలువలు పొంగి రోడ్ల పైన వర్షపు నీరు, డ్రైనేజీ నీరు చేరి దోమలకు ఆవాసాలుగా మారాయి .దోమల స్వైర విహారం ఎక్కువైందని, గ్రామాల్లో దోమల బెడద పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉదయం, రాత్రి జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ఆపై వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. జనం నానా అవస్థలు పడుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. గ్రామాల్లోని డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండి, దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. గత వారం రోజులుగా, మండలంలోని గ్రామాల్లో, ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## ప్రొద్దుటూరు పట్టణం సిఎన్ఆర్ ఆస్పత్రిలో డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ తనిఖీలు




**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు సిఎన్ఆర్ ఆసుపత్రికి నాలుగు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ లేదని గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు. ఈ ఏడాది జూలై లో సిఎన్ఆర్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా లేదా అన్న విషయం పై తనిఖీ చేసినప్పుడు రిజిస్టర్ ఉందా లేదా అన్న విషయాన్ని గుర్తించలేని వైనం. సిఎన్ఆర్ ఆసుపత్రిని సీజ్ చేయనున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు. ఆస్పత్రి లో ఉన్న డాక్టర్ ఎంబి పద్మజ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వాగ్వాదం. తనకు నోటీసులు ఇవ్వలేదంటూ , తాను ఆన్లైన్లో 30వ తేదీ దరఖాస్తు చేశానంటూ చెప్పడంపై అధికారుల ఆగ్రహం. సిఎన్ఆర్ ఆస్పత్రిలోని వైద్యులు ప్రతాప్ రెడ్డి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టుబడిన నేపథ్యంలో ఆసుపత్రిని సీజ్ చేసేందుకు వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో జనసేన కార్యకర్త మృతి



**ఆళ్లగడ్డ నవంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని యేసునాథపురం లో జనసేన కార్యకర్త మాచర్ల నాగన్న శనివారం రోజున బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి నివాసానికి చేరుకొని పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జనసేన కార్యకర్త మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు నాగన్న చనిపోవడం చాలా బాధగా ఉంది ఈ మధ్యనే అతని భార్య కూడా చనిపోవడం ఒక్కగానొక కొడుకు అనాథగా మిగిలిపోవడం జరిగింది. తల్లి తండ్రి కోల్పోయిన ఆ పిల్లోడికి అటు జనసేన ఇటు మా కుటుంబం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతగిరిలో వృద్ధమహిళలకు పింఛన్లు అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు రంజిత్.



**అనంతగిరి మండలం. నవంబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరిలో శనివారం నాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మోసియా రంజిత్ వృద్ధ గిరిజన మహిళలకు పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లు వృద్ధ మహిళలు సక్రమంగా వినియోగించుకొని ఆనందకరమైన జీవితం పొందాలని నాయకుడు మహిళలకు సూచించారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ముమ్మాటికి ప్రజలు గమనించాలని అన్నారు కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ నాయకుడు చిట్టం సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

- అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి రూ. 1,97,000 చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి .యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి, మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన యువకుడు ఎలకల రాజు అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతనికి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అధిక మొత్తంలో ఖర్చు అవుతుంది. ఈ మేరకు అతని సమస్యను జిల్లా తెలుగు యువత జనరల్ సెక్రటరీ బలగ శంకర భాస్కర రావు ,మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి సి.ఎం.ఆర్.ఎఫ్ నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ ఆదేశాల మేరకు శనివారం నాడు కూన ప్రమీల రూ. 1,97,000 సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్య పరంగా చికిత్స చేయించుకోలేక ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కొరకు అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం చంద్రబాబు అందిస్తున్న సి.ఎం.ఆర్.ఎఫ్ నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ అన్నెపు రాము , సీనియర్ నాయకులు కొంచాడ రమేష్ ( బుజ్జి ), కొంచాడ గొల్లయ్య , చింత మహేష్ ,కొంచాడ చిన్నం నాయుడు , బూత్ కన్వీనర్లు ,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంచి కామాక్షి ఆలయంలో ఘనంగా దీపారాధన కార్యక్రమం

- ఈ నెల 5 న కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలా తోరణం
- కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు ,అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గన్నవరపు నాగు ఏకాంబరేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు , ప్రత్యేక పూజలు, మంగళ హారతులు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అనంతరం సంధ్యా సమయాన ఆలయ ప్రాంగణం వద్ద దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ అన్ని మాసాలలో కెల్ల కార్తీక మాసానికి విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని తెలిపారు. ఈ పవిత్రమైన రోజున విష్ణుమూర్తి యోగ నిద్ర నుండి మేల్కొన్నారని , కార్తీక ఏకాదశిని ఆచరిస్తే వెయ్యి అశ్వమేధ యాగాలు , వంద రాజసూయ యాగాలు చేసిన పుణ్యం లభిస్తుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా కంచి కామాక్షి ఆలయంలో విశిష్టమైన పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు జ్వాలా తోరణం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరాలి....



**బుచ్చిరెడ్డిపాలెం నవంబర్ 1 ( ప్రజా జ్యోతి )** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వ్యాసరచన పోటీల బహుమతుల ప్రధానోత్సవం లో తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు విద్యార్థులు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బుచ్చిరెడ్డిపాలెం మండల తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈరోజు బుచ్చి మండలంలోని దామర మడుగు గ్రామంలో ఆవాజ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొన్న వారికి బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంకి %గజూ౦ం ఎవీ% వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముందు గా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం, శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనేందుకు ఎప్పుడూ ముందుండాలని అప్పుడే వారిలో మంచి చేతి వ్రాత తెలివితేటలు పెరిగేందుకు ఉపయోగపడతాయన్నారు తాను కూడా ప్రభుత్వ స్కూల్లో చదువుకునే ఉన్నత స్థానాలకి మంచి చేతి వ్రాత తెలివితేటలు పెరిగేందుకు ఉపయోగపడతాయన్నారు తాను కూడా ప్రభుత్వ స్కూల్లో చదువుకునే ఉన్నత స్థానాలకి చేరుకున్నానన్నారు. విద్యార్థులు గురువులు చెప్పే పాటాలను, శ్రద్ధగా వినాలన్నారు. అప్పుడే మంచి క్రమశిక్షణ విద్యార్థులుగా తయారయ్యి ఉన్నత స్థానాలకు వెళ్తారని తెలిపారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులలో ప్రోత్సహించేందుకు ఆవాజ్ మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం ద్వారా వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చదువులలో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ షేక్ సిరాజ్, ఉపాధ్యాయులు, ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు జానీ భాషా, మండల కార్యదర్శి షేక్ మునీర్ బాషా, మండల అధ్యక్షుడు షేక్ జక్రియ మండల కమిటీ సభ్యులు గయాజ్, షాకిర్ తదితరులు పాల్గొన్నారు

# కావలి రైతులు సంతోషంగా ఉన్నారు...

తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలను ఎదుర్కొన్న అధికారులకు అభినందనలు...

పకృతి వైపు ఎదురు చూడాల్సిన అవసరం లేదు, రైతుల సంతోషంగా పంటలు పండించుకోవచ్చు..

ఇరిగేషన్ అధికారులతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సమీక్ష సమావేశం..

వరుణ దేవుడి కరుణతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంతో – కావలి సస్యశ్యామలంగా మారుతోంది!" ం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**కావలి నవంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలకు కావలి నియోజకవర్గం లో అన్ని చెరువులకు కూడా పుష్కలంగా నీరు రావడంతో కావలి రైతులు సంతోషంగా ఉన్నారని, వరదల ప్రభావం వల్ల ఇలాంటి ప్రమాదం లేకుండా ఎదుర్కొన్న అధికారులకు అభినందనలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన టిడిపి కార్యాలయంలో ఇరిగేషన్, సోమశిల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కావలి నియోజక వర్గంలో అత్యధిక వర్షపాతం పడటంతో ఇరిగేషన్ సంబంధించిన చానల్స్,బ్రిడ్జిలు, చెరువులు మరియు డ్రైన్స్ దెబ్బతిన్నాయి దానికి కారణంగా నీటి సంఘాల అధ్యక్షులు,చెరువు అధ్యక్షులు,గ్రామస్తులతో మాట్లాడి దెబ్బతిన్న చెరువులు డ్రైనేజ్ కు సంబంధించి 316 పనులకు గాను 2832.26 లక్షలు రూపాయలు ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపడం జరిగింది అని అన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి రైతులు రెండు పంటలు పండించుకున్న తర్వాత కూడా మళ్లీ వర్షాలు పుష్కలంగా కురిసి చెరువులు నిండుకుండలా ఉండడంతో మూడో పంట కూడా రైతులు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ వరదల కారణంగా ప్రతి చెరువు దగ్గర ఇరిగేషన్ అధికారులు అందుబాటులో ఉంటూ ముందస్తు చర్యలు తీసుకొని ఏ ఒక్క చెరువు కూడా తెగకుండా చూసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇరిగేషన్, సోమశిల, మరియు డ్రైనేను డిపార్ట్మెంట్ ఒక టీం గా ఏర్పడి సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.ఇలాంటి అధికారులు, సిబ్బంది కావలి నియోజకవర్గం లో ఉన్నందుకు ఎంతో సంతోషమన్నారు. అందరము కలిసి రైతులు సస్యశ్యామలంగా ఉండేందుకు కృషి చేద్దామన్నారు.ఈరోజు కావలిలో త్రాగునీరు,సాగునీరు పుష్కలంగా ఉండేందుకు కారణం వరుణ దేవుడైతే ఒకపక్క రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న శ్రీరాముని పాలనందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనత అన్నారు.ఇరిగేషన్ అధికారులే కాకుండా,విద్యుత్, పోలీస్, పారిశుద్ధ్య శాఖలు కూడా తుఫాను ఎదురుకునేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, అలాంటి రైతు కష్టం తీరాలంటే పంటలు వేసుకునేందుకు పుష్కలంగా నీరు ఉండాలన్నారు. తుఫాన్ వరదల వల్ల ప్రతి రైతు కూడా ఈ రోజు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సోమశిల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక




**శిరివెళ్ల నవంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్** పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవింద రాజు ఉమ్మడి కర్నూలు జిల్లా స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31న తేదీన శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హ్యాండ్ బాల్ అండర్ 17 బాలికల విభాగంలో నవ్యశ్రీ అండర్ 14 బాలుర విభాగంలో కె అరవింద్ స్టాండ్ బైలుగా ఆహాద్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ తెలియజేశారు. వీరు గుంటూరు జిల్లా తెనాలిలో మరియు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి తెలియజేశారు. పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయును లు, విద్యార్థిని ,విద్యార్థులు, పాల్గొన్నారు.

## జిఎన్ఎస్ఎస్, కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యల స్వీకరణ



**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.) స్పెషల్ కలెక్టర్ (ఎఫ్.ఏ.సి.)గా విధులు నిర్వహించిన ఎస్. నీలమయ్య రిలీవ్ అవ్వడంతో ఆ స్థానాన్ని అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగింది. ఆ మేరకు అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్ లో జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.), కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలేరు - నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పథకంలో భాగంగా అన్ని రకాల భూసేకరణ, పరిహారం, విస్తరణ సంబందిత అన్నిరకాల పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా పెండింగ్ లేకుండా చర్యలు చేపడతామన్నారు.

## ప్రొద్దుటూరులో బయటపడిన శ్రీ కృష్ణదేవరాయ శిలా శాసనం



**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు పట్టణం సినీ హబ్ వెనక ఓ ఇంటి నిర్మాణం కోసం తవ్వుతుండగా శ్రీకృష్ణదేవరాయ శిలా శాసనం ఒకటి బయలు పడిందని భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి శనివారం తెలిపారు. కొత్తగా నిర్మించే ఇంటి కోసం ప్రొద్దుటూరుకు చెందిన వెన్నపూస భరత్ రెడ్డి సూపర్వైజర్ గా పని చేస్తుండడంతో ఈ శాసనం గురించి మునిరత్నం రెడ్డికి చెప్పారు. క్రీస్తుశకం 1523 జనవరి 24 శనివారం ఈ శిలా శాసనం వేయించారన్నారు. విశ్వవిజేత శ్రీకృష్ణదేవరాయలు తిరుమలదేవి పుణ్యం కోసం కావులూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాకారట కోడి (ఆలయ శిఖరం) కట్టించారని వివరించారు. కావులూరు ప్రాంతంలోని తిప్పారెడ్డిపల్లి, గ్రామనపల్లి రెండు గ్రామాల నుంచి వచ్చే దొమ్మరి పన్ను ను దొమ్మరి రామచంద్రుడు తిరుమల రాయని కుమారుడు రాజులయ్య చెన్నకేశవ స్వామి కి ఇచ్చారని తెలిపారు. అలాగే 24 దొమ్మరి కులాల పుణ్య కోసం అమృతపల్ల దశమి పుణ్యకాలమందు సేవలందించేందుకు చెన్నకేశవదేవునికి 15 రూకలను రాజులయ్య బహుకరించినట్లు నమోదు చేయబడిందని డైరెక్టర్ వెల్లడించారు.

## నీరు తగ్గకపోతే పంటలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశం



**బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ కారణంగా చిన్న గంజాం మండలం లోని కడవ కుదురు, గొనసపూడి గ్రామాల పరిధిలో నీటిలో మునిగిన వరి పొలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ శనివారం పరిశీలించారు.5896 ఎకరాల్లో వరి నీటిలో మునిగిపోయిందని మండల వ్యవసాయ అధికారిణి వివరించగా, కలెక్టర్ మూడు రోజుల తరువాత కూడా నీరు తగ్గకపోతే ఆ పొలాలను నష్టపంటలుగా నమోదు చేయాలని సూచించారు. పొలాల నుండి నీటిని మోటార్ల సాయంతో తొలగించే చర్యలు చేపట్టాలని, అవసరమైతే డ్రోన్ల సాయంతో కూడా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులను ధైర్యం చెబుతూ, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ...



**సీతారామపురం నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని రంగనాయుడుపల్లి, అయ్యవారిపల్లి పూసల కాలనీ, బాలాయపల్లి అంగన్వాడీ కేంద్రాలను శనివారం ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షాను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణతోపాటు పౌష్టికాహారం పంపిణీలో సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారుల ఎత్తు, బరువులను పోషణ్ ట్రాకర్ యాప్ తో పాటు రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం అందిస్తూ ప్రీస్కూల్ హాజరు పెరిగేలా చూడాలన్నారు.అనంతరం రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## భైరవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం



**దుత్తలూరు నవంబర్ 1(ప్రజా జ్యోతి ప్రతినిధి)డి. ప్రసాద్** శనివారం దుత్తలూరు మండలం భైరవరం పంచాయతీలోని భైరవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తెలుగు యువత నాయుకులు చింతగుంపల కృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉదయం 7 గంటల నుంచి సచివాలయం సిబ్బందితో కలిసి వెళ్లి వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 డయాలసిస్ పేషెంట్లకు 10000 పూర్తిగా మంచానికి అంకితమైన వాళ్లకి 15000 ప్రతి నెల 1 తేదీన పెన్షన్ పంపిణి కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అనేది పేదలకు అన్యాయం చేయడమే

**– మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి**




**నవంబర్ 1 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** 2019,2024 సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం స్థాపించిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనార్థం జిల్లాల వారీగా 17 మెడికల్ కాలేజీ లను ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాం లో విజయనగరం, రాజమండ్రి,ఏలూరు,మచిలీపట్నం, నంద్యాల, పాడేరు, పులివెందుల, ఏడు మెడికల్ కాలేజీలు పూర్తయ్యాయన్నారు. 2024-2025 సంవత్సరంలో ప్రారంభం కావలసిన ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పిడుగురాళ్ల, 2025-2026 సంవత్సరంలో ప్రారంభం కావాల్సిన అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పార్వతీపురం, పాలకొల్లు, పెనుకొండ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వంలో పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల పేద విద్యార్థులకు వైద్య,విద్య అందనంత దూరం అవుతుంది అన్నారు.ఫీజులు భరించలేనంతగా, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందన్నారు. లక్ష కోట్లు విలువచేసే ప్రజల ఆస్తులు ప్రైవేటు పరం అవుతున్నాయి,ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడపాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజా ఆరోగ్య వ్యవస్థలో బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం దేయంగా కావాలన్నారు. ఈ అంశాల పైన గవర్నర్ కి కోటి సంతకాల సేకరణ అందజేయడం జరుగుతుందన్నారు. ఎకరా రూపాయికే ప్రైవేట్ కంపెనీలకు భూములు లీజుకు కేటాయించడం అనేది చాలా దుర్మార్గమైన విషయం అన్నారు.

## విపత్తు బాధితులకు చేయూతగా టీడీపీ సీనియర్ నాయకుడు సాదు నాగేశ్వరరావు



**బాపట్ల నవంబర్1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంతా తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాపట్ల పరిసర పేద కుటుంబాలకు టీడీపీ సీనియర్ నాయకులు సాదు నాగేశ్వరరావు మానవతా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొండుబాట్లపాలెం కట్టమీద నివసిస్తున్న నిరుపేదలు తీవ్ర కష్టాలు పడుతున్నారని తెలుసుకున్న ఆయన తక్షణమే సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా 40 మంది వృద్ధులకు దుప్పట్లు, 200 మందికి పులిహోర ప్యాకెట్లు, 100 మంది పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రజలతో మాట్లాడిన నాగేశ్వరరావు మాట్లాడుతూ విపత్తు సమయాల్లో నిరుపేదలకు చేయూతనివ్వడం దేవుడు మనకు ఇచ్చిన వరం. మానవతా విలువలు పాటించే ప్రతి ఒక్కరూ ఇలాంటి సమయాల్లో ముందుకు రావాలి అన్నారు.స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు ఆయన సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా సాదు నాగేశ్వరరావు మానవతా హృదయంతో సేవ చేసే వ్యక్తిగా మరోసారి ప్రశంసలు అందుకున్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం లో కార్యక్రమానికి రూ.35,000 విరాళం అందజేత వైసీపీ నేత ముదునూరి మురళి రాజు



**కాకినాడ జిల్లా నవంబర్ 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలో శనివారం అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. గ్రామంలో సగర్లు రామాలయం వద్ద గ్రామ పెద్దలు, భక్తుల సహాయ సహకారాలతో ఆంజనేయస్వామి విగ్రహానికి మండపాన్ని ఏర్పాటు చేశారు. సగరులు ఆహ్వానం మేరకు ఆంజనేయస్వామి విగ్రహ పున ప్రతిష్టా మహోత్సవంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నర్సాపురం పార్లమెంటరీ పరిశీలకుడు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు. ముదునూరికి కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముదునూరి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గతంలో స్వామి మండపం నిర్మాణానికి కమిటీ సభ్యులకు మురళీకృష్ణ రాజు 25000 విరాళంగా అందజేయడం జరిగింది. కమిటీ సభ్యులు శనివారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి మురళీ కృష్ణంరాజు రూ. 10000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ రాజు మాట్లాడుతూ గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహం ఉండడం చాలా మంచిదని, ఇది గ్రామస్తులలో ధైర్యాన్ని,శక్తిని, రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఆ స్వామి ఆశీస్సులు అందరిపై కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ కాంతి సుధాకర్, ఏపూరి నాగమణి రామారావు, శ్రీను, పిల్లా చిన్నా, పెను పోతుల నాగేశ్వరరావు, సేంద్రిపు భాస్కరరావు, బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు నెల్లూరులో మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి వేడుకలు....



**సీతారామపురం నవంబర్ 1( ప్రజా జ్యోతి న్యూస్)** దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి కార్యక్రమం నేడు నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఉదయం10.00 గంటల నుండి జరుగునని సీతారామపురం మండలం వైసీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మేకపాటి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరూ హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

## విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** పట్టణం సత్యనారాయణపేట నందు నూతన విద్యుత్ ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి అధికారులు మరియు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని ఏరియాలలో లో వోల్టేజ్ కారణంగా ఎంతోమంది ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయా న్ని స్థానిక నాయకులు మరియు అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని ఈ సందర్భంగా దాదాపుగా రెండు కోట్ల రూపాయలు వెచ్చించి 33 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించామని తెలియజేశా రు.గతంలో 2014 లోనే 33 కెవి విద్యుత్ అమలులోకి వచ్చిందని కానీ గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని కూడా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిం చాలని ఉద్దేశంతో ఈ విద్యుత్తు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఆలూరు నియోజక వర్గం వదిలి గుంతకల్లు నియోజకవర్గంకి వచ్చినప్పు డు ప్రజలందరికీ తాను ఒకే మాట చెప్పానని నేను కేవలం ఒక ఎమ్మెల్యేగా కాకుండా మీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా ఉండి మీ అందరికీ న్యాయం చేస్తానని చెప్పనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుర్తు చేశారు,నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఒక్కసారి మంత్రిగా పని చేసిన కూడా ఎక్కడ అహంకారంగా ఉండ కుండా ప్రజల అందరితో ఒక కుటుంబ సభ్యుడిగా కలిసే ఉంటున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ...

పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాధవరావు..



**జలదంకి నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వం తూచా తప్పకుండా సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ఉదయం 6 గంటలకే వృద్ధులకు దివ్యాంగులకు , ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల ఆదేశాల మేరకు జలదంకి మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లను కూటమి నేతలతో కలిసి అందజేసిన జలదంకి ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు యాదవ్.

## పేకాట స్థావారాలపై పోలీసులు మెరుపు దాడులు

**18 మంది పేకాటరాయుళ్ళు అరెస్ట్, 6,060 నగదు స్వాధీనం**




**దువ్వూరు,నవంబర్ 1( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం పరిధిలోని గుడిపాడు, చిన్న సింగనపల్లె గ్రామాలలో పేకాట స్థావరాలపై దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్, తమ సిబ్బందితో కలిసి మెరుపు దాడులు చేశారు. 18 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 6,060 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ వెల్లడించారు. ట్రైనింగ్ ఎస్ఐ జగదీశ్వర రెడ్డి, ఏఎస్ఐ నాగభూషణం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాచవారిపల్లి లో వ్యాధి నిరోధక టీకాల : కార్యక్రమం తనిఖీ..



**దుత్తలూరు నవంబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి ) డి.ప్రసాద్** దుత్తలూరు మండల పరిధిలోని రాచవారి పల్లి గ్రామంలో దుత్తలూరు పీహెచ్సీ వైద్యుడు ఆయుబ్ అఫ్సర్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు ఆయన మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి తల్లికి పుట్టిన బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు డ్రాప్ అవుట్ లెఫ్ట్ అవుట్ మైగ్రేటెడ్ తల్లులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల చేతుల్లో ఎన్టీఆర్ భరోసాలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బాపట్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని పలు వార్డులలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఆనందం వెల్లివిరిసింది. బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు గారు స్వయంగా పాత, కొత్త లబ్ధిదారులందరికీ పెన్షన్ చెల్లింపులు అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పెన్షన్ సొమ్ము అందుకున్న వృద్ధులు, వికలాంగులు, విధవ మహిళలు తమ కుటుంబానికి ఇది ఆర్థిక ఆపన్నహస్తమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పట్టణ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కార్పొరేషన్ డైరెక్టర్లు చాపా సోమయ్య, చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి, మందపాటి ఆంద్రెయ కార్మూరి అంజనేష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అర్హతే ప్రామాణికంగా ఫించన్లు పంపిణీ

**– ఫించన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ వాసుదేవ రావు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** అర్హతే ప్రామాణికంగా ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికి పారదర్శకంగా లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు , తోలాపి ,కింతలి ,రాపాక,గొల్లపేట గ్రామాలలో ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఫించన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం , రాష్ట్ర అభివృద్దే ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హత కలిగి ఉండి ఫించన్ అందని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే తమని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అవ్వ తాతల మొహంలో ఆనందం వెలువ

**ఉదయం 6 గంటలకి పింఛన్ పంపిణీ టిడిపి ప్రభుత్వమే**

**వల్లప్పదు టిడిపి నాయకులుగూడాల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ షేక్ ఖాజా హుస్సేన్**




**మర్రిపాడు నవంబర్ 1 ( ప్రజా జ్యోతి న్యూస్ )** కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ఉదయం 6 గంటలకే వృద్ధులకు దివ్యాంగులకు వితంతువు లకు రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు అల్లంపాడు గ్రామంలో టిడిపి నాయకులు గూడాల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ ఖాజా హుస్సేన్, సచివాలయ సిబ్బంది కలిసి ప్రతి ఇంటికి తిరిగి అవ్వ,తాతలకు పెన్షన్లు అందజేశారు.



# ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ..

## స్టన్నింగ్‌గా శర్వానంద్ బైకర్ గ్లింప్స్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి శర్వా 36. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి బైకర్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ.. ఇటీవలే టైటిల్ లుక్ కూడా విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ బైకర్ గ్లింప్స్ షేర్ చేశారు. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ కట్ చేసిన గ్లింప్స్ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ మరోసారి మూవీ లవర్స్ కు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శర్వా 36లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తుండగా.. బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.




## 'పెద్ది'లో జాన్వీ కపూర్ పాత్ర ఇలా

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్.. తెలుగులో చేస్తున్న రెండో సినిమా 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా నటిస్తుండగా.. షూటింగ్ జోరుగా సాగుతోంది. ఈ నెలలో తొలి పాట రిలీజ్ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఎలాంటి ప్రకటన లేకుండా జాన్వీ కపూర్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో చిన్న హింట్ ఇచ్చారు. 'దేవర'లో ఎన్టీఆర్ సరసన పల్లెటూరి అమ్మాయిలా చేసిన జాన్వీ కపూర్.. 'పెద్ది'లోనూ దాదాపు అలాంటి రోల్ లోనే కనిపించనుంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్‌తో క్లారిటీ వచ్చేసింది. అచ్చియమ్మ అనేది జాన్వీ పాత్ర పేరు. చూస్తుంటే ఈమెది మైక్ సెట్టింగ్ నిర్వహించే పాత్రలా కనిపిస్తుంది. కొన్నిరోజులు ఆగితే ఈ విషయమై క్లారిటీ రావొచ్చు. 'పెద్ది' మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హీరోహీరోయిన్లుగా కాగా.. 'మీర్జాపుర్' ఫేమ్ దివ్యేందు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమన్ సంగీతమందిస్తున్నారు. బుచ్చిబాబు దర్శకుడు. వచ్చే మార్చి 27న మూవీని థియేటర్లలోకి తీసుకొస్తామని ప్రకటించారు. కానీ షూటింగ్స్‌లో కాస్త ఆలస్యమవుతోందనే టాక్ వినిపిస్తుంది. మరి అనుకున్న తేదీకి వస్తారా లేదంటే వాయిదా పడొచ్చా అనేది తెలియాల్సి ఉంది.

## అల్లు ఫ్యామిలీ వేడుకలో మెగా కుటుంబం సందడి




మెగా ఫ్యామిలీలో మరో శుభవార్త! యంగ్ హీరో అల్లు శిరీష్ పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమయ్యారు. తన ప్రేయసి, బిజినెస్ ఫ్యామిలీకి చెందిన నయనిక రెడ్డితో ఆయన నిశ్చితార్థం శుక్రవారం (అక్టోబర్ 31) హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య అల్లు శిరీష్-నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను శిరీష్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఈ వేడుకలో మెగా ఫ్యామిలీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి డెనిమ్ జాకెట్, జీన్స్‌తో సూపర్ లుక్‌లో ఉండగా.. రామ్ చరణ్-ఉపాసన, వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.

# దేవరతో లాభాలు..

# 'ఓజీ' ఎందుకు కొనలేదంటే..: నిర్మాత




టాలీవుడ్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... దేవర సినిమా భారీగా లాభాలు అందించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న నటిస్తున్న కొత్త సినిమా గర్ల్‌ఫ్రెండ్‌కు ఆయన నిర్మాతగా ఉన్న విషయం తెలిసిందే. గతంలో బేబీ సినిమాకు సహ నిర్మాతగా కూడా ఉన్నారు. ఇప్పటి వరకు సుమారు 100కు పైగా సినిమాలను ధీరజ్ డిస్ట్రిబ్యూట్ చేశారు. తాను ఎక్కువగా క్రిష్ణా, గుంటూరు, సీడెడ్‌లలో చాలా సినిమాలను డిస్ట్రిబ్యూటర్‌గా కొనసాగారు. ప్రముఖ నిర్మాత నాగవంశీతో తనకు ఎక్కువ అనుబంధం ఉన్నట్లు ధీరజ్ పేర్కొన్నారు. వంశీతో ఉన్న పరిచయం వల్ల దేవర సినిమాను క్రిష్ణా, అనంతపురం జిల్లాలలో డిస్టిబ్యూటర్‌గా విడుదల చేశానన్నారు. అయితే, తాను అనుకున్న లాభం కంటే ఎక్కువగానే వచ్చినట్లు ఆయన ఇలా తెలిపారు. 'దేవర సినిమా చాలామందికి డబ్బులు మిగిల్చింది. అయితే, ఒకరిద్దరు నష్టపోయి ఉండొచ్చు కూడా.. వారికి ఏదోరూపంలో వంశీ న్యాయం చేస్తారు. నాగవంశీ సినిమాలు తీసుకున్నవారు ఎవరూ నష్టపోరు. ఒకవేళ ఎవరైనా నష్టపోతే వారిన తప్పకుండా ఆదుకుంటారు. ఇండస్ట్రీలో ఈ విధంగా డిస్ట్రిబ్యూటర్స్‌ను ఆదుకునే ఏకైక నిర్మాత నాగవంశీ మాత్రమే.. కానీ, వార్2 సినిమాతో మాతో పాటు ఆయన కూడా భారీగా నష్టపోయారు. వార్2 మూవీ బాలీవుడ్ వాళ్లది కాబట్టి నష్టపోయిన వారికి ఆయన కూడా ఏం చేయలేకపోయారు. అయినప్పటికీ ఏదో రూపంలో న్యాయం చేస్తారు.' అని ధీరజ్ అన్నారు. ఏపీలో ఓజీ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయాలని తాను అనుకున్నట్లు ధీరజ్ ఇలా చెప్పారు. క్రిష్ణా జిల్లాలో ఓజీ డిస్ట్రిబ్యూట్ కోసం ఏకంగా రూ. 12 కోట్లు అడిగడంతో రిస్క్ చేయడం ఎందుకని వదిలేసినట్లు ఇలా తెలిపారు. 'ఓజీ సినిమాకు మంచి మార్కెట్ ఉంది. కానీ, అంతకు మించి ఎక్కువ ధీల్స్ జరిగాయి. ఓజీ మేకర్స్ చెప్పిన మొత్తానికి కొంటే నష్టం తప్పదని వదిలేశాను. మొదటిరోజు భారీ కలెక్షన్స్ వచ్చినప్పటికీ లాంగ్ రన్‌లో రూ. 5 కోట్లకు పైగా కలెక్షన్స్ రావచ్చని ఒక అంచనా ఉంది. కానీ, ఓజీ కోసం రూ. 12 కోట్లు అడగడంతో వద్దని వదిలేశాను. అని ధీరజ్ చెప్పారు. అయితే, బాక్సాఫీస్ లెక్కల ప్రకారం క్రిష్ణా జిల్లాలో ఓజీ రూ. 8 కోట్లు రాబట్టిందని సమాచారం.



# రవితేజ మాస్ జాతరలో ఆ ఇద్దరు కమెడియన్లు మిస్..

## రన్‌టైం ఎంత ట్రిమ్ చేశారంటే..?

టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటించిన మాస్ జాతర థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా నటించాడు. అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మొదట ఈ చిత్రంలో కమెడియన్స్ సత్య, గెటప్ శ్రీను నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రమోషనల్ పోస్టర్ల ద్వారా తెలియజేశారు. అయితే ఫైనల్ కట్ వచ్చే సరికి మాత్రం వారి సన్నివేశాలు మిస్సయ్యాయి. ముందుగా మేకర్స్ 160 నిమిషాల రన్‌టైం ప్లాన్ చేశారట. అయితే ఆ తర్వాత ఈ నిడివిని 144 నిమిషాలకు ట్రిమ్ చేశారు. రవితేజ ఎంటర్‌టైనింగ్ స్టైల్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే సత్యలాంటి పర్‌ఫెక్ట్ కామిక్ స్టైల్ ఉన్న కమెడియన్ సన్నివేశాలుంటే సినిమాకు మరింత ప్లస్ అయ్యేదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంతకీ మేకర్స్ ఫైనల్ కట్‌లో సత్య, గెటప్ శీను సీన్లు ఎందుకు ట్రిమ్ చేశారనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కించారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com